వాయిస్ ఆఫ్ ప్రజలు

# వాయిస్ టుడే

TGTEL/25/A2649

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం – మననేత్రం

Follow

పేజీలు 10

మంగళవారం, జనవరి 20, 2026

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## ఏపీలో నేత కార్మికులకు త్రిఫ్ట్ ఫండ్ విడుదల

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నేతన్నలకు కూటమి ప్రభుత్వం శుభవార్తను అందించింది. నేతన్నలకు సంబంధించిన త్రిఫ్ట్ ఫండ్ నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. ఈ విషయాన్ని ఏపీ మంత్రి సవిత మీడియాకు తెలియజేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మొదటి విడతగా త్రిఫ్ట్ ఫండ్ నిధులను విడుదల చేసినట్లు మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 133 చేనేత సహకార సంఘాల బ్యాంకు ఖాతాల్లో రూ.1.67 కోట్లను జమ చేశామని తెలిపారు. ఈ నిధుల ద్వారా మొత్తం 5,726 మంది నేతన్నలకు లబ్ధి చేకూరనుందని వెల్లడించారు. ఈ సందర్భంగా సంక్రాంతి పండుగకు ముందే ఆప్కోకు సంబంధించిన రూ.5 కోట్ల బకాయిలను ప్రభుత్వం చెల్లించిందని మంత్రి సవిత గుర్తు చేశారు. అదే విధంగా డిసెంబర్ నెలలో రూ.2.42 కోట్ల బకాయిలను కూడా ఆప్కో ద్వారా చెల్లించినట్లు తెలిపారు. ఈ రెండు నెలల వ్యవధిలోనే రూ.9 కోట్లకు పైగా నిధులను నేతన్నలకు అందించామని వివరించారు.

### హీరో విజయ్‌ని మరోసారి విచారించిన సీబీఐ

విజయ్‌పై పలు కీలక ప్రశ్నలు సంధించిన అధికారులు

ఫిబ్రవరిలో చార్జిషీట్ దాఖలుకు సీబీఐ సన్నాహాలు



### బీజేపీ నూతన జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ ఏకగ్రీవ ఎన్నిక

పార్టీ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేయనున్న నబీన్

జేపీ నడ్డా పదవీ కాలం ముగియడంతో అనివార్యమైన ఎన్నిక

గత ఏడాది డిసెంబర్‌లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియామకం



ఉగ్రవాదంపై చర్యలు తీసుకోవాలే కానీ,

### ఆజ్యం పోయకూడదు

పోలండ్ ఉపప్రధానికి జైశంకర్ చురక

గత ఏడాది పాకిస్థాన్ వెళ్లి కశ్మీర్‌పై ఉమ్మడి ప్రకటన చేసిన పోలండ్ ఉప ప్రధాని

ఉగ్రవాదాన్ని భారత్ ఎప్పటికీ వ్యతిరేకిస్తూనే ఉంటుందని జైశంకర్ విమర్శ

ఉగ్రవాదంపై మెతక వైఖరిని విడనాడాలని పిలుపు





## చిరస్థాయిగా మేడారం మహాజాతర

రూ.101 కోట్లతో గద్దెల ఆధునికీకరణ.. జాతర ప్రాంగణానికి సమగ్ర మౌలిక వసతులు

పైలాన్‌ను ఆవిష్కరించిన సీఎం రేవంత్‌రెడ్డి.. కుటుంబ సమేతంగా వనదేవతలకు మొక్కులు

మనవడితో కలిసి సీఎం తులాభారం.. భవిష్యత్ తరాలకు ఆదివాసీ సంప్రదాయాల పరిరక్షణ

వరంగల్, జనవరి 19 : మేడారం మహా జాతర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయేలా గద్దెలను ఆధునికీకరించినట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. తరతరాలుగా కొనసాగుతున్న ఆదివాసీ సంప్రదాయాలు, వనదేవతల ఆచారాలు భవిష్యత్ తరాలకు స్పష్టంగా తెలియాలనే ఉద్దేశంతో జాతర ప్రాంగణాన్ని అభివృద్ధి చేసినట్లు చెప్పారు. ఇంతటి గొప్ప కార్యక్రమంలో పాల్గొనే అవకాశం దక్కడం తనకు దైవానుగ్రహమేనని సీఎం వ్యాఖ్యానించారు. మేడారం మహా జాతరకు సంబంధించి రూ.101 కోట్ల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనుల పైలాన్‌ను సీఎం రేవంత్‌రెడ్డి సోమవారం ఆవిష్కరించారు. ఈ అభివృద్ధి పనుల్లో గద్దెల ఆధునికీకరణ, ప్రాకారం నిర్మాణం, ఫ్లోరింగ్, అంతర్గత డ్రైనేజీ వ్యవస్థ, క్రౌడ్ లైటింగ్, వాచ్‌టవర్, తొమ్మిది స్వాగత ద్వారాల ఏర్పాటు ఉన్నాయి. అలాగే హరిత హోటల్ నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు సీసీ రోడ్డు, గద్దెల నుంచి జంపన్నవాగు వరకు రహదారి విస్తరణ, కూడళ్ల అభివృద్ధి పనులను చేపట్టారు. సీఎం రేవంత్‌రెడ్డి

(మిగతా 2వ పేజీలో)

## హరీశ్‌రావుకు సిట్ నోటీసు

ట్యాపింగ్ కేసులో విచారణకు హాజరు కావాలని ఆదేశం

సీఆర్పీసీ సెక్షన్ 160 కింద అందజేత

మంగళవారం ఉదయం 11 గంటలకు రావాలంటూ సోమవారం రాత్రి నోటీసు

నార్సింగ్ నివాసంలో సిబ్బందికి అందజేత

సిద్దిపేట పర్యటనలో ఉన్న మాజీ మంత్రి

హరీశ్‌కు నోటీసు ఇదే తొలిసారి



హైదరాబాద్, జనవరి 19 : ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలనం చోటుచేసుకుంది. మాజీ మంత్రి హరీశ్ రావుకు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నోటీసులు జారీ చేసింది. మంగళవారమే (నేడు) జూబ్లీహిల్స్ పోలీసు స్టేషన్లోని సిట్ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని సోమవారం రాత్రి సీఆర్పీఎస్ సెక్షన్ 160 కింద నోటీసు ఇచ్చింది. మంగళవారం ఉదయం 11 గంటలకు అధికారుల ఎదుట హాజరు కావాలని అందులో పేర్కొంది. జూబ్లీహిల్స్ ఏసీపీ పి.వెంకటగిరి ఈ నోటీసులను జారీ చేశారు. 2024 మార్చి పదో తేదీన నమోదైన కేసు క్రైం నంబరు 243/2024 ఐపీసీ సెక్షన్ 166, 409, 427, 201, 120(బీ) రెడ్‌విత్ 34.3 ఆఫ్ పీడీపీపీ యాక్ట్ 1984 సెక్షన్ 65, 66, 66(ఎఫ్)(1)(బీ)(2) అండ్ 70 ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యాక్ట్ కింద పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసు తదుపరి విచారణలో భాగంగా ఈ నోటీసులు జారీ చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కొన్ని వాస్తవాలు, ఘటనలపై మీకు అవగాహన ఉందని దర్యాప్తులో తెలిసిందని, దానిపై విచారించాల్సి ఉందని, మంగళవారం ఉదయం 11 గంటలకు జూబ్లీహిల్స్ ఏసీపీ కార్యాలయంలో వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావాలని అందులో పేర్కొన్నారు. నిజానికి, హరీశ్ రావు తన సొంత నియోజకవర్గం సిద్దిపేట పర్యటనలో ఉండగా.. నార్సింగిలోని ఆయన నివాసానికి అధికారులు చేరుకున్నారు. ఇంట్లో కుటుంబ సభ్యులు కూడా ఎవరూ లేరు. దాంతో, నోటీసు కాపీని సిబ్బందికి అందజేశారు. కాగా, రాజకీయంగా

(మిగతా 2వ పేజీలో)



## 'నైని' నుంచి దృష్టి మళ్లించేందుకే డ్రామాలు

బామ్మర్ది సృజన్‌రెడ్డి సామ్ బయటపడటంతో వణుకు

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డివి డైవర్షన్ పాలిటిక్స్

సుప్రీంకోర్టు కొట్టేసిన కేసుతో మళ్లీ కొత్త డ్రామా

మాజీమంత్రి హరీశ్‌రావుపై కావాలనే కక్ష సాధింపు

భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, జనవరి19 : రాజకీయంగా ఎదుర్కోలేక, పాతకేసులతో ఇబ్బందిపెట్టాలని చూస్తున్న రేవంత్‌రెడ్డిని ఎట్టిపరిస్థితుల్లో వదలబోమని, ఎన్ని అక్రమ కేసులు పెట్టినా ప్రజల కోసం ఎంతదూరమైనా వెళ్తామని

(మిగతా 2వ పేజీలో)

## 2,500 మందితో వందేమాతరం ప్రదర్శన

కీరవాణిని అభినందించిన బండి సంజయ్

వందేమాతరం గీతం 150వ వార్షికోత్సవం సందర్భంగా రిపబ్లిక్ డే పరేడ్ ప్రత్యేక ప్రదర్శన

సంగీతం అందిస్తున్న ఎం.ఎం. కీరవాణి

దేశవ్యాప్తంగా 2500 మంది కళాకారులతో భారీ కార్యక్రమం

కీరవాణి కృషిని కొనియాడిన కేంద్ర మంత్రి బండి సంజయ్

కేంద్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఈ వేడుక నిర్వహణ



హైదరాబాద్, జనవరి 19 : ప్రముఖ సంగీత దర్శకుడు, ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణికి కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అభినందనలు తెలిపారు. గణతంత్ర దినోత్సవ పరేడ్ కోసం కీరవాణి స్వరాలు సమకూర్చడం ఒక చరిత్రాత్మక ఘట్టమని ఆయన అభివర్ణించారు. వందేమాతరం గీతం

(మిగతా 2వ పేజీలో)





## తెలంగాణ స్పీకర్‌కు సుప్రీం నోటీసులు

ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసులో కీలక మలుపు

కోర్టు ధిక్కారంపై పిటిషన్ దాఖలు

స్పీకర్ తీరుపై సుప్రీంకోర్టు అసహనం

కేటీఆర్ పిటిషన్‌తో కలిపి విచారణ

2 వారాల్లో నిర్ణయం తీసుకోవాలన్న ఆదేశం

తదుపరి విచారణ ఫిబ్రవరి 6కు వాయిదా

న్యూఢిల్లీ, జనవరి 19 : బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి ఫిరాయించారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేల అనర్హత కేసులో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ కేసులో స్పీకర్ కోర్టు ధిక్కారానికి పాల్పడ్డారంటూ బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన సుప్రీం ధర్మాసనం ఈ మేరకు ఆదేశాలు

(మిగతా 2వ పేజీలో)

# చిరస్థాయిగా మేడారం మహాజాతర

సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు గద్దెల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి వనదేవతలకు మొక్కులు చెల్లించారు. ఆయనతో పాటు సతీమణి గీతారెడ్డి, కుమార్తె నైమిషా రెడ్డి, అల్లుడు శరత్, మనవడు రేయాన్ష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క, కొండా సురేఖ, దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, వివేక్, వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్ తదితరులు సీఎం వెంట ఉన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. "మేడారం చరిత్ర, ఆదివాసీల ఆచారాలు నిలిచిపోయేలా ఈ ప్రాంగణాన్ని అభివృద్ధి చేశాం. ఈ పనుల్లో భాగస్వాములైన మంత్రులు, అధికారులు, పూజారులందరికీ అభినందనలు" అని అన్నారు. జాతర సమయంలో లక్షలాది భక్తులు సౌకర్యంగా దర్శనం చేసుకునేలా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. సమ్మక్క, సారలమ్మలకు సీఎం రేవంత్‌రెడ్డి బెల్లంతో తులాభారం వేశారు. మనవడు రేయాన్ష్‌తో కలిసి తులాభారం నిర్వహించగా, 68 కిలోల బెల్లాన్ని వనదేవతలకు సమర్పించారు. అనంతరం సీఎం కుటుంబ సమేతంగా మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం, కుటుంబ సభ్యులు, ఉప ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లను పూజారుల సంఘం ఘనంగా సత్కరించింది. పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు, పూజారులు కాక సారయ్య, సిద్ధబోయిన అరుణ్, భోజారావు, కొక్కెర రమేశ్, రఘుపతిరావు, సిద్ధబోయిన స్వామి చీరలు, సారెలు, వనదేవతల ప్రసాదాలను అందజేశారు. సోమవారం ఉదయం 6.25 గంటలకు మేడారం గద్దెలకు



చేరుకున్న సీఎం రేవంత్‌రెడ్డి, తులాభారం అనంతరం కొద్దిసేపు పూజారులు, మంత్రులతో ప్రాంగణంలో మాట్లాడారు. ఆ తర్వాత రూ.101 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను అధికారికంగా ప్రారంభించారు.

# 'నైని' నుంచి దృష్టి మళ్లించేందుకే డ్రామాలు



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ స్పష్టంచేశారు. తెలంగాణ ఉద్యమం మొదలు ఇప్పటి వరకు ప్రజల కష్టాల్లో తోడుంటున్న నాయకుడు హరీశ్‌రావని, అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంలో ఆయన చూపిస్తున్న తెగువను తట్టుకోలేక ముఖ్యమంత్రి వెన్నులో వణుకు పుట్టిందని దుయ్యబట్టారు. 24 నెలలుగా రాష్ట్రప్రభుత్వాన్ని నిలదీస్తున్నందుకే కక్ష సాధింపుచర్యలకు దిగుతున్నారని, చట్టం, న్యాయస్థానాలపై తమకు పూర్తి గౌరవం, నమ్మకం ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం కేటీఆర్ ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజల పక్షాన రేవంత్ ప్రభుత్వాన్ని వెంటాడుతామని, సర్కార్ తప్పుడు విధానాలు ఎండగట్టి తీరుతామని ఈ క్రమంలో తమపై ఎన్ని తప్పుడు కేసులు పెట్టినా విచారణకు సిద్ధమని ప్రకటించారు. నోటీసులతో ప్రతిపక్ష గొంతు నొక్కాలని చూడటం ప్రభుత్వ పెద్దల అవివేకానికి నిదర్శమని, చౌకబారు బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదని కేటీఆర్ స్పష్టం చేశారు. సీఎం బామ్మర్ది సృజన్‌రెడ్డికి సంబంధించిన బొగ్గు కుంభకోణం బయటపడటంతోనే, ప్రజల దృష్టిని మళ్లించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొత్త డ్రామాకు తెరలేపారని కేటీఆర్ ధ్వజమెత్తారు. అందులో భాగంగా సుప్రీంకోర్టు కొట్టేసిన ఫోన్ ట్యాపింగ్ అంశంలో మళ్లీ మాజీమంత్రి హరీశ్‌రావుకు నోటీసులిచ్చి అటెన్షన్ డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతున్నారని నిప్పులు చెరిగారు. రాజకీయ వేధింపులే పరమావధిగా కాంగ్రెస్ పార్టీ పాలన సాగిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎలాంటి పస లేదని, అది కేవలం రాజకీయ కక్ష సాధింపు చర్య మాత్రమేనని సాక్షాత్తూ సుప్రీంకోర్టు స్పష్టంగా తేల్చి చెప్పిందని కేటీఆర్ గుర్తుచేశారు. అత్యున్నత న్యాయస్థానమే కేసును కొట్టేసి, పొలిటికల్ డ్రామాకు తెరదించినా మళ్లీ మాజీ మంత్రి హరీశ్‌రావుకు నోటీసులివ్వడం చూస్తుంటే రేవంత్‌రెడ్డి సరార్ ఎంత దిగజారిందో అర్థమవుతున్నదని మండిపడ్డారు. అసలు నోటీసుల వెనుకనున్న కారణం ఇప్పుడు రాష్ట్ర ప్రజలందరికీ అర్థమైపోయిందని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బావమరిది సూదిని సృజన్‌రెడ్డికి అడ్డగోలుగా జరిగిన బొగ్గు గనుల కేటాయింపు కుంభకోణాన్ని సాక్ష్యాధారాలతో బయటపెట్టామని, భారీ సామ్ నుంచి తప్పించుకోవడానికే రాత్రికి రాత్రే హరీశ్‌రావుకు నోటీసులు పంపారని కేటీఆర్ వివరించారు. ఇది పకాగా రేవంత్‌రెడ్డి మార్ డైవర్షన్ పాలిటిక్స్ అని ఎద్దేవా చేశారు. అవినీతి ఆరోపణల నుంచి తప్పించుకోవడానికి ప్రతిపక్ష నేతలపై బురద చల్లడం, నోటీసులతో బెదిరించడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటుగా మారిందని ఆగ్రహం వ్యక్తంచేశారు.

# హీరో విజయ్‌ని మరోసారి విచారించిన సీబీఐ

**కరూర్ తొక్కిసలాట కేసులో నటుడు విజయ్ విచారణ పూర్తి**

**ఢిల్లీలో రెండోసారి 5 గంటలకు పైగా ప్రశ్నించిన సీబీఐ**

**విజయ్‌పై పలు కీలక ప్రశ్నలు సంధించిన అధికారులు**

**ఫిబ్రవరిలో చార్జిషీట్ దాఖలుకు సీబీఐ సన్నాహాలు**



తమిళనాడు వెట్రి కళగం (టీవీకే) అధినేత, ప్రముఖ నటుడు విజయ్‌ను కరూర్ తొక్కిసలాట కేసులో సీబీఐ రెండోసారి విచారించింది. సోమవారం ఢిల్లీలోని సీబీఐ ప్రధాన కార్యాలయంలో ఈ విచారణ దాదాపు ఐదున్నర గంటల పాటు సాగింది. ఈ కేసు దర్యాప్తులో ఇది కీలక దశగా భావిస్తున్నారు. గతేడాది సెప్టెంబర్ 27న కరూర్‌లో విజయ్ నిర్వహించిన రాజకీయ ర్యాలీలో భారీగా జనం తరలిరావడంతో తొక్కిసలాట జరిగింది. ఈ ఘోర దుర్ఘటనలో 41 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై దేశవ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమవడంతో, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సీబీఐ దర్యాప్తు చేపట్టింది. ఈ కేసులో సంబంధం ఉన్న వారిని ఢిల్లీకి పిలిపించి సీబీఐ అధికారులు విచారిస్తున్నారు. జనవరి 12న మొదటిసారి విజయ్‌ను ఆరు గంటల పాటు ప్రశ్నించారు. విచారణ సందర్భంగా, "ర్యాలీలో ట్రాఫిక్ రద్దీని గమనించారా? జనాన్ని నియంత్రించడంలో ఏడు గంటల ఆలస్యం ఎందుకు జరిగింది? రద్దీ ఉన్నప్పటికీ కాన్వాయ్‌ను ఎందుకు ముందుకు పోనిచ్చారు?" వంటి పలు కీలక ప్రశ్నలను అధికారులు విజయ్ ముందు ఉంచినట్లు సమాచారం. కొన్ని ప్రశ్నలకు ఆయన సమాధానమివ్వగా, మరికొన్నింటికి పత్రాలు చూసి చెబుతానని, సమయం కావాలని కోరినట్లు తెలిసింది. విచారణ ముగిశాక, విజయ్‌కు మళ్లీ ఎలాంటి సమన్లు జారీ చేయలేదని టీవీకే పార్టీ అడ్మినిస్ట్రేటర్ నిర్మల్ కుమార్ స్పష్టం చేశారు. విజయ్‌ను అరెస్టు చేస్తారంటూ సోషల్ మీడియాలో వస్తున్న వదంతులను నమ్మవద్దని, దర్యాప్తునకు తాము పూర్తిగా సహకరిస్తామని ఆయన తెలిపారు. కాగా, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో, ఫిబ్రవరి రెండో వారంలోగా ఈ కేసు చార్జిషీట్‌ను సుప్రీంకోర్టులో దాఖలు చేయడానికి సీబీఐ సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

# హిందువులపై దాడులు.. స్పందించిన బంగ్లాదేశ్ ప్రభుత్వం

**వాటిలో మతపరమైన ఉద్దేశాలు లేవంటూ ప్రకటన**

**చాలా వరకు నేరపూరిత స్వభావం కలిగినవారు చేసినవేనన్న బంగ్లాదేశ్**

**645 ఘఘటనల్లో 71 మతపరమైనవని వెల్లడి**

**50 ఘటనలపై పోలీసులు కేసు నమోదు చేసినట్లు వెల్లడి**




తమ దేశంలో హిందువులు, ఇతర మైనారిటీలపై జరుగుతున్న దాడులపై బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం స్పందించింది. తమ దేశంలో మైనారిటీలకు సంబంధించిన ఘటనల్లో చాలా వరకు నేరపూరిత స్వభావం కలిగిన వ్యక్తులు చేసినవేనని, వాటిలో మతపరమైన ఉద్దేశాలు లేవని తెలిపింది. మైనారిటీలకు సంబంధించి గత ఏడాది 645 ఘటనలు చోటు చేసుకున్నాయని పేర్కొంది. ఈ మేరకు ఆ దేశ తాత్కాలిక ప్రధాని మహమ్మద్ యూనస్ కార్యాలయం వివరాలు వెల్లడించింది. వాటిలో 71 ఘటనల్లో మతపరమైన కోణాలు ఉన్నట్లు పేర్కొంది. ఆలయాలపై దాడులకు సంబంధించి 38 ఘటనలు నమోదైనట్లు తెలిపింది. ఆ 71 ఘటనలకు సంబంధించి 50 అంశాల్లో పోలీసులు కేసు నమోదు చేసినట్లు వెల్లడించింది. మిగిలిన 21 ఘటనలపై తగిన చర్యలు తీసుకున్నామని పేర్కొంది. నేరం ఏదైనా తీవ్రంగానే పరిగణిస్తున్నామని బంగ్లాదేశ్ స్పష్టం చేసింది. మరోవైపు, ఈ ప్రకటనను బంగ్లాదేశ్ హిందూ, బుద్ధిస్ట్, క్రిస్టియన్ యూనిటీ కౌన్సిల్ తీవ్రంగా ఖండించింది. ఇలాంటి ప్రకటనలు నేరస్థులను ప్రోత్సహించి, వారికి శిక్షపడదనే భావనను కలిగిస్తాయని ఆందోళన వ్యక్తం చేసింది. గత మూడు వారాల వ్యవధిలోనే 10 మందికి పైగా హిందువులు బంగ్లాదేశ్‌లో హత్యకు గురయ్యారు. దీంతో అక్కడి హిందువులు, ఇతర మైనారిటీల భద్రతపై భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఈ దాడులపై చర్యలు తీసుకోవాలని బంగ్లాదేశ్‌పై ఒత్తిడి తెచ్చిన నేపథ్యంలో ఈ ప్రకటన వెలువడింది.

## హరీశ్‌రావుకు సిట్ నోటీసు

తీవ్ర దుమారం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో తొలిసారిగా బీఆర్ఎస్ కీలక నేతకు నోటీసులు జారీ చేయడం.. ఇప్పుడు ఏకంగా ఆయనను విచారించి స్టేట్‌మెంట్ రికార్డు చేసేందుకు సిట్ సిద్ధం కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ కేసులో ఇప్పటికే పలువురు ప్రస్తుత, మాజీ అధికారులు, రాజకీయ నాయకుల్ని విచారించిన సిట్.. విచారణలో లభించిన సమాచారం ఆధారంగా హరీశ్ రావును విచారించి స్టేట్‌మెంట్ రికార్డు చేసేందుకు సిద్ధమైంది. నిజానికి, సిట్ నుంచి తనకు నోటీసులు అందుతాయని హరీశ్‌రావు గతంలోనే ప్రకటించారు. పంచాయతీ ఎన్నికల ముందు ఫార్ములా ఈ కారు రేసులో కేటీఆర్‌కు నోటీసులు జారీ చేశారని, మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో తనకు ఇస్తారని ముందుగానే అంచనా వేసి చెప్పారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో రాజకీయ నాయకుల ప్రమేయం ఉండదని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అవసరాన్నిబట్టి అధికారులు ట్యాపింగ్ చేస్తారని హరీశ్‌రావు గతంలో వ్యాఖ్యానించడం గమనార్హం. ఇక, పలువురు అధికారులు, నాయకులను విచారించిన తర్వాత దర్యాప్తులో భాగంగా హరీశ్‌కు సిట్ నోటీసులు జారీ చేసింది. ఈ కేసులో ముందు నుంచీ కేసీఆర్ పేరు వినిపిస్తున్న నేపథ్యంలో రాబోయే రోజుల్లో ఆయనకు కూడా నోటీసలు జారీ చేసి స్టేట్‌మెంట్ రికార్డు చేసే అవకాశాలు ఉన్నాయని అధికార వర్గాలు చెబుతున్నాయి.

# 2,500 మందితో వందేమాతరం ప్రదర్శన

150వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని 2,500 మంది కళాకారులతో ఈ ప్రదర్శన ఏర్పాటు చేస్తుండడం నిజంగా అద్భుతమని బండి సంజయ్ కొనియాడారు. సంగీతం, జాతీయ స్ఫూర్తి, ప్రతిష్ఠ అన్నీ కలగలిసిన ఈ కార్యక్రమం దేశానికి ఒక చారిత్రక నివాళి అవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈనెల 26న జరిగే రిపబ్లిక్ డే పరేడ్‌లో భాగంగా, కేంద్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక ప్రదర్శన జరగనుంది. భారత స్వాతంత్ర్య స్ఫూర్తిని రగిల్చిన 'వందేమాతరం' గీతం 150వ వార్షికోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన 2,500 మంది కళాకారులు ఈ ప్రదర్శనలో పాల్గొననుండగా, దీనికి కీరవాణి సంగీతాన్ని సమకూర్చారు. ఈ అరుదైన అవకాశంపై కీరవాణి కూడా స్పందించారు. "వందేమాతరం! చరిత్రాత్మక గీతం 150వ వార్షికోత్సవం సందర్భంగా, జనవరి 26న జరిగే రిపబ్లిక్ డే పరేడ్‌కు సంగీతం సమకూర్చే గౌరవం నాకు దక్కింది. ఇది నాకెంతో సంతోషాన్ని కలిగిస్తోంది. దేశ స్ఫూర్తిని చాటే ఈ కార్యక్రమాన్ని అందరూ వీక్షించాలి" అని ఆయన తన సోషల్ మీడియాలో తెలిపారు. ఈ అపురూప ఘట్టం కోసం దేశవ్యాప్తంగా సంగీత ప్రియులు, ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## ఉగ్రవాదంపై చర్యలు తీసుకోవాలే కానీ, ఆజ్యం పోయకూడదు: పోలండ్ ఉపప్రధానికి జైశంకర్ చురక

**గత ఏడాది పాకిస్థాన్ వెళ్లి కశ్మీర్‌పై ఉమ్మడి ప్రకటన చేసిన పోలండ్ ఉప ప్రధాని**

**ఉగ్రవాదాన్ని భారత్ ఎప్పటికీ వ్యతిరేకిస్తూనే ఉంటుందని జైశంకర్ విమర్శ**

**ఉగ్రవాదంపై మెతక వైఖరిని విడనాడాలని పిలుపు**

భారత్‌తో స్నేహ సంబంధాలు కోరుకునే దేశాలు ఉగ్రవాదంపై మెతక వైఖరిని విడనాడాలని భారత విదేశాంగ మంత్రి జైశంకర్ స్పష్టం చేశారు. పోలండ్ ఉప ప్రధాని, విదేశాంగ మంత్రి రాడోస్లావ్ సికోర్స్కీతో జరిగిన సమావేశంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. గత ఏడాది పాకిస్థాన్ పర్యటన సందర్భంగా రాడోస్లావ్ జమ్ము కశ్మీర్‌పై స్పందిస్తూ, కశ్మీర్ సమస్యను సామరస్యంగా పరిష్కరించాలని పాక్ నేతలతో కలిసి ఉమ్మడి ప్రకటన విడుదల చేశారు. ఈ నేపథ్యంలో జైశంకర్ స్పందిస్తూ, ఉగ్రవాదాన్ని భారత్ ఎప్పటికీ వ్యతిరేకిస్తూనే ఉంటుందని, కాబట్టి తమ దేశంతో స్నేహం కోరుకునే వారు ఉగ్రవాదంపై మెతక వైఖరిని ప్రదర్శించవద్దని కోరారు. ఉగ్రవాదులు ఎప్పటికైనా ప్రపంచ దేశాలకు ముప్పుగా మారే అవకాశం ఉందని హెచ్చరించారు. సరిహద్దు ఉగ్రవాదం వల్ల భారత్ ఎదుర్కొంటున్న సమస్యల గురించి రాడోస్లావ్‌కు తెలుసని అన్నారు. సరిహద్దు ఉగ్రవాదానికి ఎవరూ ఆజ్యం పోయకూడదని జైశంకర్ హితవు పలికారు. ప్రపంచం ఇబ్బందికర పరిస్థితుల్లో ఉన్న సమయంలో ప్రత్యేకంగా భారత్‌ను లక్ష్యంగా చేసుకోవడం అన్యాయమని ఆయన అభిప్రాయపడ్డారు. భారత్–పోలండ్ మధ్య సంబంధాలు స్థిరంగా కొనసాగుతున్నాయని, వాటిని కాపాడుకోవడానికి నిరంతరం అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

# బీజేపీ నూతన జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ ఏకగ్రీవ ఎన్నిక

**పార్టీ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేయనున్న నబీన్**

**జేపీ నడ్డా పదవీ కాలం ముగియడంతో అనివార్యమైన ఎన్నిక**

**గత ఏడాది డిసెంబర్‌లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియామకం**

భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నూతన జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రేపు ఉదయం 11 గంటలకు ఆయన పార్టీ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. నితిన్ నబీన్ ప్రస్తుతం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కొనసాగుతున్నారు. ప్రస్తుత అధ్యక్షుడు జేపీ నడ్డా పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో ఈ ఎన్నిక జరిగింది. నితిన్ నబీన్ (46) బీహార్ రాష్ట్రానికి చెందినవారు. ఆయనను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గత ఏడాది డిసెంబర్‌లో బీజేపీ ప్రకటించింది. ఆయనను పార్టీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని అధిష్ఠానం భావిస్తున్నట్లు అప్పుడే వార్తలు వెలువడ్డాయి. నబీన్‌కు ఆరెస్సెస్ నేపథ్యం ఉంది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బాంకీపూర్ నుంచి నబిన్ నాలుగోసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు.

# తెలంగాణ స్పీకర్‌కు సుప్రీం నోటీసులు

జారీ చేసింది. ఇదే అంశానికి సంబంధించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన ప్రధాన పిటిషన్‌తో మహేశ్వర్‌రెడ్డి పిటిషన్‌ను కలిపి విచారించాలని ధర్మాసనం సూచించింది. తదుపరి విచారణను ఫిబ్రవరి 6కు వాయిదా వేసింది. గత వారం ఇదే కేసుపై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు స్పీకర్ తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి ఫిరాయించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న మొత్తం 10 మంది ఎమ్మెల్యేలలో చివరి ముగ్గురికి సంబంధించిన అనర్హత పిటిషన్లను స్పీకర్ ఇంకా తేల్చకపోవడంపై ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది చివరి అవకాశమని స్పష్టం చేస్తూ, మిగిలిన పిటిషన్లపై రెండు వారాల్లో తప్పనిసరిగా నిర్ణయం తీసుకోవాలని అల్టిమేటం జారీ చేసింది. ఈ అంశంపై నిర్ణయం తీసుకునేందుకు ఎనిమిది వారాల గడువు ఇవ్వాలంటూ స్పీకర్ కార్యాలయం చేసిన విజ్ఞప్తిని సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. తదుపరి విచారణ నాటికి ఇప్పటివరకు జరిగిన పురోగతితో పాటు తీసుకోబోయే నిర్ణయాలపై పూర్తి నివేదిక సమర్పించాలని స్పష్టం చేసింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్లపై జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసీతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ఇరుపక్షాలు వాడీవేడిగా వాదనలు వినిపించాయి. బీఆర్ఎస్ నేతలు తమ పిటిషన్లలో ప్రతివాదులుగా పేర్కొన్న తెలంగాణ ప్రభుత్వం, అసెంబ్లీ స్పీకర్ కార్యాలయం తరఫున సీనియర్ న్యాయవాదులు ముకుల్ రోహత్గీ, అభిషేక్ మను సింఘ్వీ, నిరంజన్‌రెడ్డి వాదనలు వినిపించారు. స్పీకర్ ఇటీవల కంటి శస్త్రచికిత్స చేయించుకోవడంతో పాటు అసెంబ్లీ సెక్రటరీ జనరల్ మార్పు, ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల కారణంగా విచారణలో జాప్యం జరిగిందని వారు ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటికే కొన్ని అంశాలపై విచారణ పూర్తయిందని, మరికొన్నింటిపై తీర్పు రిజర్వ్ చేశామని తెలిపారు. అయితే, రెండు వారాల్లో పురోగతి కనిపిస్తే నాలుగు వారాల సమయం ఇస్తామని ధర్మాసనం స్పష్టం చేస్తూ విచారణను వాయిదా వేసింది.

# పంజాబీ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా 'లోహ్రీ సగన వేడుకలు'





హైదరాబాద్, జనవరి 19: పంజాబీ సేవా సమితి 27వ 'లోహ్రీ సగన' వేడుకలు సికింద్రాబాద్ లోని తివోలి గార్డెన్స్ ఘనంగా జరిగాయి. అద్భుతమైన సాంస్కృతిక ప్రదర్శనలు, పంజాబీ సమాజం సభ్యులతో ఉత్సాహభరితంగా ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్ హాజరయ్యారు. సాంప్రదాయ భోగి మంటలను ముఖ్య అతిథితో పాటు పంజాబీ సేవా సమితి ప్యాట్రన్స్ రవి ఓహ్రీ, డి.ఎన్.గౌరీ, ప్రేమ్ కపూర్, రమేష్ పాసి, పంజాబీ సేవా సమితి అధ్యక్షుడు దీపక్ కుమార్ జైరత్, పూర్వ అధ్యక్షులు పాల్ శర్మ, యోగేష్ సర్పాల్, పర్దీప్ లూంబా, సునీల్ పూరి, ఉమేష్ థక్రాల్, ఉపాధ్యక్షులు జగ్మోహన్ సచ్దేవా, నవీన్ పాసి, అనూప్ ఫాకే, రోమి అరోరా, కోశాధికారి యోగేష్ సర్పాల్, జనరల్ సెక్రటరీ రాజ్ కుమార్ గనోత్రా, జాయింట్ సెక్రటరీ అమిత్ ఖర్బందా, అడ్వైజరీ కమిటీ సభ్యుడు ముఖేష్ అరోరా తదితరులు వేడుకలను ప్రారంభించారు. పంజాబీ ఆచారం ప్రకారం నువ్వులు, బెల్లం, మొక్కజొన్నలు, వేరుశెనగలను పవిత్ర అగ్నిలో భక్తితో సమర్పించారు. అనంతరం ప్రజాశ్రేయస్సు, సామరస్యం, ఆశీర్వాదాల కోసం ప్రార్థనలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్ మాట్లాడుతూ పంజాబీ సేవా సమితి నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు మన సంస్కృతి, వారసత్వాలను భవిష్యత్ తరాలకు తెలియజేసేందుకు దోహద పడతాయ న్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాలలో ఉండే ప్రజలు తమ సంస్కృతి సాంప్రదాయాలను ముందుకు తీసుకుపోతూ విలువలతో కూడిన మెరుగైన జీవితాన్ని గడపాలన్నారు. సాయంత్రం పంజాబీ కమ్యూనిటీ యువత ఆకట్టుకునే సాంస్కృతిక ప్రదర్శనలతో పాటు ఉత్సాహభరితమైన సంగీత ప్రదర్శనలు, పంజాబీ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని వారు ప్రదర్శించారు. పంజాబీ కమ్యూనిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో ఈ వేడుకకు హాజరయ్యారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాల్స్ వడ్డించిన పంజాబీ రుచికరమైన వంటకాలను ఆస్వాదించారు. సమాజ ఐక్యత యొక్క బలమైన భావాన్ని పెంపొందించడంతో పాటు కార్యక్రమానికి హాజరైన ప్రతినిధులు ప్రశంసించారు. కార్యక్రమంలో పంజాబీ సేవా సమితి ఎగ్జిక్యూటివ్ సభ్యులు గుల్షన్ పస్రిజా, రమేష్ తనేజా, నితిన్ టాండన్, విశాల్ భాటియా, జైపాల్ ఖురానా, మహిళా విభాగం సభ్యులు ప్రీతా అరోరా, నందా మల్హోత్రా, రష్మి ఖన్నా, మెహ్రా, షైలీ కపూర్, రచిత్ పూరి, సమితిలోని ప్రముఖులు పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణ కోసం ప్రపంచ పర్యావరణ సంస్థ చేస్తున్న కృషి అభినందనీయం

### ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి

హైదరాబాద్, జనవరి 19: పర్యావరణ పరిరక్షణ కోసం ప్రపంచ పర్యావరణ సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమని ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి అన్నారు. దేశంలో ఏ సంస్థ, ఏ వ్యక్తీ చేయలేని విధంగా గత 14 ఏళ్లుగా ప్రపంచ పర్యావరణ సంస్థ చేస్తున్న పర్యావరణ ఉద్యమం గొప్పదని, దీనికి నా సంపూర్ణ మద్దతు ఉంటుందని చెప్పారు. ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఆదివాసీల పండుగైన మేడారం సమ్మక్క -సారలమ్మ మహా జాతర -2026 (జనవరి 28 నుండి 31 వరకు) ను జాతీయ స్థాయిలో గుర్తించేలా, ప్రపంచవ్యాప్త గుర్తింపు కోసం 22 భారతీయ భాషలలో రూపొందించిన 'స్వచ్ఛ మేడారం' పోస్టర్లు, క్లాత్ బ్యానర్లను సోమవారం హిమాయత్ నగర్‌లో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సిహెచ్. భద్ర, ప్రధాన కార్యదర్శి నిఖిల్ సాయి,ఎండి. రెజ్వాన్, డాక్టర్ ఏ. జోత్స్నారావు, సిహెచ్. సాగర్ సుమెర్ తదితరులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేను ఇండోర్ జిల్లా కలెక్టర్?గా పనిచేసిన సమయంలో ప్రజల మద్దతుతో స్వచ్ఛ ఇండోర్ నగరానికి రూపకల్పన చేశానని, వరుసగా ఎనిమిది సార్లు దేశంలోనే అత్యుత్తమ స్వచ్ఛ నగరంగా ఇండోర్ నిలవడం, అనేక అంతర్జాతీయ పురస్కారాలు పొందడం మనందరికీ గర్వకారణ మన్నారు. ఆ స్ఫూర్తితోనే నేడు ప్రపంచ పర్యావరణ సంస్థ పనిచేస్తుండడం సంతోషకర మన్నారు. దేశవ్యాప్తంగా కోట్లాదిమంది భక్తులు తరలివచ్చే మేడారం మహా జాతరను ప్లాస్టిక్, కాలుష్య రహితంగా తీర్చి దిద్దాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. దీనికి ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో ఈ ప్రయత్నానికి సహకరించాలని అయన పిలుపునిచ్చారు. సంస్థ అధ్యక్షులు డాక్టర్ సిహెచ్. భద్ర,కలయిక ఫౌండేషన్ చైర్మన్ చీరాల నారాయణ మాట్లాడుతూ.. ప్రస్తుతం ప్రపంచ మానవాళి ముందున్న అతిపెద్ద సమస్య పర్యావరణ కాలుష్యమని. దీనిని నివారించేందుకు ప్రపంచ పర్యావరణ సంస్థ, స్వచ్ఛ ఇండోర్ రూపశిల్పి పరికిపండ్ల నరహరి స్ఫూర్తితో పనిచేయడం హర్ష నియమన్నారు. స్వచ్ఛ మేడారం లక్ష్యంగా జరుగుతున్న ఈ మంచి కార్యక్రమంలో మనందరం భాగస్వాములం అవుదామని విజ్ఞప్తి చేశారు.

## ముచ్చర్ల సత్తన్న 93 జయంతి వాల్ పోస్టర్ ఆవిష్కరణ

### – ఉస్మానియా యూనివర్సిటీ ఐక్య విద్యార్థి సంఘాలు



సికింద్రాబాద్ (వాయిస్ టుడే ):ఉస్మానియా యూనివర్సిటీ లోని ఆర్ట్స్ కళాశాల వద్ద ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ముచ్చర్ల సత్తన్న 93 వ జయంతి కార్యక్రమం ఈ నెల రవీంద్ర భారతి లో నిర్వహించడం జరుగుతుంది అని దానికి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది అని వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ మొదటి తరం వాగ్గేయకారుడు, వైతాలీకుడు, తెలంగాణ ఉద్యమం కారుడు ముచ్చర్ల సత్తన్న అని, వారు ముచ్చర్ల గ్రామంలో పుట్టి తన ఊరు పేరునే మార్చుకున్న గొప్ప ఉద్యమ కారుడు అని వారు తెలిపారు. 1959 పంచాయితీ వ్యవస్థ వచ్చిన తరువాత ముచ్చర్ల గ్రామ సర్పంచ్ గా, రెండు సార్లు పంచాయితీ సమితి ప్రెసిడెంట్, హనుమకొండ సమితి ప్రెసిడెంట్ గా పనిచేసి, 1983 లో ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ నుండి హనుమకొండ నుండి ఎమ్మెల్యే గా తన రాజకీయ గురువు హయగ్రీవ చారి మీద 21,415ఓట్ల మెజారిటీ తో గెలుపొంది, 1983 నుండి 1985 వరకు రవాణా శాఖ మంత్రి గా పనిచేసారు అని వారు తెలిపారు. 1952 నాన్ ముల్కి, ఇడ్లీ సాంబార్ గో బ్యాక్ ఉద్యమం లో క్రియాశీలిక పాత్ర పోషించాడు. 1953 స్టేట్ రీ ఆర్గనైజషన్ కమిషన్ ముందు రాబోయే ప్రమాదం ను ముందే గ్రహించి తెలంగాణ సోదరా తెలుసోకోరా మోస పోకురా అని తన పాటలతో ఉద్యమం చైతన్య పరచటంలో ముందు పాత్ర వహించాడు అని వారు తెలిపారు. ముచ్చర్ల సత్యనారాయణ గారి సాహిత్యం, ఉద్యమం చరిత్ర ను పాఠ్యంశాలలో చేరల్చాలని వారు ప్రభుత్వం ను డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం ను పెద్ద ఎత్తున విద్యార్థులు, మేధావులు హాజరు అయి విజయవంతం చేయాలని వారు తెలిపారు ఈ కార్యక్రమం లో విద్యార్థి నాయకులు దర్శనం జాన్, అందె కృష్ణ, రవి నాయక్, వంశీ, కొమ్మనబోయిన సైదులు, కృష్ణం రాజు, వినయ్, సాయి కృష్ణ, అంజన్, రమేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




## గణేష్‌కు 'మిస్టర్ టీన్ ఆఫ్ సౌత్ ఇండియా ఫస్ట్ రన్నరప్' అవార్డు

హైదరాబాద్, జనవరి 19: అరోరా యూనివర్సిటీలో బీటెక్ రెండో సంవత్సరం చదువుతున్న 19 ఏళ్ల ఈషాన్ గణేష్ యెల్దే ప్రతిష్టాత్మకమైన 'మిస్టర్ టీన్ ఆఫ్ సౌత్ ఇండియా -- ఫస్ట్ రన్నరప్' అవార్డును గెలుచుకున్నాడు. ప్రముఖ ఫ్యాషన్ లుక్స్ పేజెంట్ కౌశల్ మందా మార్గదర్శకత్వంలో నిర్వహించిన 'ది లుక్స్ పేజెంట్'లో పాల్గొని తన వ్యక్తిత్వం, ఆత్మవిశ్వాసం ప్రదర్శనతో న్యాయనిర్ణేతలను, ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు. ఈషాన్ గణేష్ సాధించిన ఈ అద్భుత విజయం యువతకు స్ఫూర్తిగా నిలుస్తోందని పలువురు ప్రశంసించారు. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు. ఈషాన్ గణేష్ కు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్నేహితులు, బంధువులతో పాటు తెలంగాణ బజరంగ్ సేన అధ్యక్షుడు ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు, బజరంగ్ సేన మహిళా అధ్యక్షురాలు వాణి, కృష్ణవేణి, బజరంగ్ సేన రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ప్రభు బిరదార్, బాలాజీ, నరేష్, విజయ్ తదితరులు అభినందనలు తెలియజేశారు.

## నేడు టీడబ్ల్యూజేఎఫ్ హైదరాబాద్ జిల్లా సమావేశం



హైదరాబాద్, జనవరి 19: తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) హైదరాబాద్ జిల్లాస్థాయి సమావేశం ఈనెల 20 వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటలకు రాంనగర్‌లోని రాజ్ ఫంక్షన్ హాల్‌లో జరుగుతుందని ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య తెలిపారు. ఈ సమావేశంలో హైదరాబాద్ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 32 జిల్లాల్లో మాదిరిగా హైదరాబాద్ జిల్లాలో ఫెడరేషన్ కమిటీ ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయని, ఇందులో భాగంగా ఇటీవల హైదరాబాద్ లో పనిచేస్తున్న అనేక మంది ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులతో సమాలోచన చేయడం జరిగిందని తెలిపారు. ఈనెల 20న జరిగే సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు, పలువురు హైదరాబాద్ సీనియర్ జర్నలిస్టులు పాల్గొంటారని,ఈ సందర్భంగా జిల్లా అడ్ హక్ కమిటీ వేయడం జరుగుతుందని తెలిపారు. సభ్యత్వ నమోదు అనంతరం జిల్లా మహాసభ, నూతన కమిటీ ఎన్నిక జరుగుతుందని మామిడి సోమయ్య తెలిపారు. హైదరాబాద్ లో పనిచేస్తున్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఈ సమావేశంలో పాల్గొని టీడబ్ల్యూజేఎఫ్ సభ్యత్వం తీసుకోవాలని ఆయన కోరారు.



## హెచ్.ఎం.టి నగర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు సర్కిల్ డిప్యూటీ కమిషనర్ నిత్యానందకు వినతి పత్రం

నాచారం(వాయిస్ టుడే): హెచ్.ఎం.టి నగర్ పెద్ద చెరువులో గుర్రపు డెక్క విపరీతంగా పెరిగిపోయిందని, దీనివల్ల చెరువు నీరు కలుషితమై దుర్వాసన వస్తోందని నాయకులు వివరించారు. చెరువులో గుర్రపు డెక్క కారణంగా ఆ ప్రాంతంలో దోమలు విపరీతంగా పెరిగిపోయాయని, తద్వారా స్థానిక ప్రజలు డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అదే విధంగా ఎమీ డివిజన్ పరిధిలో నిలిచిపోయిన రోడ్ల మరమ్మతులు, డ్రైనేజీ పనులు మరియు ఇతర అభివృద్ధి పనులను తక్షణమే పునఃప్రారంభించాలని కోరారు. డివిజన్లోని ప్రజలు ఎదుర్కొంటున్న ఈ తీవ్రమైన సమస్యలను దృష్టిలో ఉంచుకుని, యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టి సమస్యలను పరిష్కరించాలని డిప్యూటీ కమిషనర్?ను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రామ్ రెడ్డి, రమేష్ గౌడ్, అశ్వద్ధామ రెడ్డి, మహేష్ యాదవ్, మునీరుద్దీన్ , రహీం ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



## దైవచింతనతోనే మానసిక ప్రశాంతత: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజ

కుత్బుల్లాపూర్ జనవరి19( వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ దుండిగల్ 296 డివిజన్ శంభీపూర్ లోని శ్రీశ్రీశ్రీ మల్లన్న ఎల్లమ్మ తల్లి వార్ల కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ జిల్లా బీఆరచవతీతీచస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు . ఈ సందర్భంగా ఆలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ అంగరంగ వైభవంగా జరుగుతున్న ఎల్లమ్మ మల్లన్న కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి, మాజీ ప్యాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి తాజా మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, విష్ణు వర్ధన్ రెడ్డి, మరియు స్థానిక నాయకులు, గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



## "రెడీమిక్స్ లారీ డ్రైవర్స్‌కి న్యాయం చేసిన"

### బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి

కుత్బుల్లాపూర్ జనవరి 19(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దుందిగల్ మండల్ లో బౌరంపేట్ లోని రెడీమిక్స్ లారీ ఓనర్ అశోక్ దగ్గర డ్రైవర్ గా యువరాజ్, హెల్పర్స్ హిమాన్షు, సమీర్, అనే కార్మికులు గత కొన్ని సంవత్సరాలుగా డ్రైవర్ హెల్పర్స్ గా మొత్తం ముగ్గురు పని చేయడం జరుగుతుం ది... డ్రైవర్, యువరాజుకు హిమాన్షు, సమీర్, కొన్ని అనివార్య కారణాలవల్ల ముగ్గురికి ప్రతినెల వేతనాలు కరెక్టు ఇవ్వకపోవడం డ్యూటీ మానేయడం జరిగింది... ఓనర్ అశోక్, ముగ్గురికి కలిపి జులై నెల వేతనం మొత్తం డ్రైవర్ యువరాజ్ కి, 22000/-హెల్పర్ హిమాన్షు, 12000/- సమీర్ 12000/- మొత్తం ముగ్గురుకి కలిపి నలపై ఆరు వేల,46000/- రూపాయలు ఇవ్వాల్సి ఉండగా ఇవ్వకుండా దుర్భాషలాడి డ్రైవర్ హెల్పర్స్ ని బెదిరించి పంపించేవాడు వాళ్లకు ఏం చేయాలో అర్ధం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి డ్రైవర్ల ద్వారా తెలుసుకొని బి ఆర్ టి యు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి అతని గురించి తెలుసుకొని రవి కార్యాలయం వద్దకు వెళ్లి, యువరాజ్, హిమాన్షు, సమీర్, జరిగిన అన్యాయం చెప్పుకున్నారు.. ఆ తర్వాత వెంటనే స్పందించిన, రవి హుటాహుటిన రెడీమిక్స్ లారీ ఓనర్ అశోక్ దగ్గరికి వెళ్లి ఈ ముగ్గురు కార్మికులకు రావలసిన జులై నెల వేత్తనం గురించి మాట్లాడి, డ్రైవర్ యువరాజ్,22000/- హిమాన్షు 12000/- సమీర్ 12000/- ముగ్గురు కలిపి మొత్తం 46000/- వేల రూపాయలు ఇప్పించడం జరిగింది... డ్రైవర్ యువరాజ్, హిమాన్షు, సమీర్, మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు...ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్ పాల్గొన్నారు.

## కాలనీ వాసులంతా ఐక్యతగా ఉన్నపుడే కాలనీ అభివృద్ధి సాధ్యం

### బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కుత్బుల్లాపూర్ జనవరి19( వాయిస్ టుడే): 131 - కుత్బుల్లాపూర్ డివిజన్ బాల్ రెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన లే ఔట్ డిస్ప్లే బోర్డును బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాలనీ వాసులంతా ఐక్యమత్యంగా ఉన్నపుడే కాలనీ అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కెఎం.గౌరీష్, కాలనీ అధ్యక్షులు పి.దుర్గారెడ్డి, ఉపాధ్యక్షులు భగీరథరెడ్డి, నాగభూషణం, వర్కింగ్ ప్రెసిడెంట్ జలునాథ్ భాను, వేమారెడ్డి, సలహాదారులు సుధాకర్ రెడ్డి, లక్ష్మయ్య, రామారావు, లింగారెడ్డి, శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, సంయుక్త కార్యదర్శి కార్తీక్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, యువ నాయకులు గిరిధర్, రమణా రెడ్డి, వెంకట్, ఆంజనేయులు, అజయ్ చారి, బొంబాయి శ్రీను, జయం చారి, రమేష్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
మంగళవారం 20 జనవరి 2026



## మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్‌కు ఆహ్వాన పత్రికలు అందజేసిన ఆలయ కమిటీ సభ్యులు

కుత్బుల్లాపూర్ జనవరి 19( వాయిస్ టుడే) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రావుల శేషగిరి మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి గిరి వర్ధన్ కార్పొరేటర్ రావుల శేషగిరి కలిసి గాజుల రామారం శ్రీశ్రీశ్రీ అన్నపూర్ణాదేవి వార్షికోత్సవం మరియు రావి నారాయణరెడ్డి నగర్ శ్రీశ్రీశ్రీ వరసిద్ధి వినాయక వార్షికోత్సవానికి ఆహ్వాన పత్రిక అందజేసిన ఆలయ కమిటీ సభ్యులు.



## ముత్యాలమ్మ దేవాలయ పంచమ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ జనవరి 19(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం లోని హెచ్ ఏ ఎల్ రాఘవేంద్ర కాలనీ (సుచిత్ర) శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ దేవాలయం పంచమ వార్షికోత్సవ సందర్భంగా ఆలయ కమిటీ వారి ఆహ్వానం మేరకు ముత్యాలమ్మ దేవాలయ పంచమ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన కుత్బుల్లాపూర్ నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారి కృప అందరిపై ఉండాలని కోరారు. అనంతరం కమిటీ వారు శ్రీశైలం గౌడ్ శాలువాతో సత్కరించి నారు. అనంతరం ఆలయ కమిటీ వారు ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుంట సిద్ధిరాములు, నాగిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రాజేశ్వర్, సిహెచ్ రాజు, దిద్ది బాలరాజు, ఆచార్యులు, గుమ్మడి మధుసూదన్ రాజు, ప్రవీణ్ కుమార్, జ్ఞానేశ్వర్, బాలప్ప, కుంట పద్మ, కల్పన, అరుణ రెడ్డి, శ్రీకాంత్, రమేష్ మంజూల్కర్ మరియు ఆలయ కమిటీ సభ్యులు, కాలనీవాసులు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## రెండు నెలలుగా బోర్ రిపేర్ పట్టించుకోని అధికారులు, అధికార ప్రతినిధులు

నాచారం (వాయిస్ టుడే):నాచారం బస్తీ దావఖాన సమీపంలో గల బోర్ మోటర్ గత 2 నెలలుగా రిపేర్ వల్ల నీళ్ళు లేక హాస్పిటల్‌కు వచ్చిన జనాలు, మార్కెట్‌లోని వ్యాపారస్తులు ఇబ్బందులు పడటం ఎటువంటి చొరవతీసుకొని పట్టించుకోని అధికార ప్రతినిధులు, అధికారులు. ఈ విషయం బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ దృష్టికి రావటంతో అక్కడకి వెళ్లి పరిశీలించి అక్కడవున్న స్థానికులతో, అధికారులకు ఫోన్ చేసి మాట్లాడటం జరిగింది. అధికారులు నిర్లక్ష్యం చేస్తే తగదు అని ఆపై అధికారులతోనైనా మాట్లాడి త్వరితగతిన బాగు చేపిస్తా అని వారికి హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో స్థానికులు లక్ష్మణ్, మల్లేష్ యాదవ్, బాలరాజ్, రమేష్, శ్రీనివాస్, రాఘవేంద్ర, యోగి,రవి, చిన్నా,మరియు బీజేపీ నాయకులు చంద్రమౌళి, క్రాంతి కుమార్,మంజులవాణి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల్లో బీసీ అడ్వకేట్‌లను గెలిపించి బీసీల ఐక్యత చాటాలి

### బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి బాణాల అజయ్ కుమార్



హైదరాబాద్: జనవరి 19;(వాయిస్ టూ డే): ఈనెల 30వ తేదీన జరిగే రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల్లో బీసీ అడ్వకేట్ లు అందరూ ఐక్యత చాటుతూ బీసీ అడ్వకేట్లను బార్ కౌన్సిలింగ్ మెంబర్‌లుగా గెలిపించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి ప్రముఖ న్యాయవాది బాణాల అజయ్ కుమార్ కోరారు. జ్యుడీషియరీ వ్యవస్థ లో కూడా బీసీ ఎస్సీ ఎస్టీ లకు చాలా అన్యాయం జరుగుతుందని, పార్లమెంట్ లో చట్టం తీసుకొచ్చి దేశంలో అన్ని వర్గాలకు రిజర్వేషన్లు అమలు అయ్యేలా చూడాలని ఇప్పటికైనా ఈ జ్యూడిషరీ వ్యవస్థలో మార్పు రావాలని ఆయన ఆకాంక్షించారు. జ్యుడిషిరీ వ్యవస్థలో దేశవ్యాప్తంగా బీసీలకు అన్యాయం జరుగుతుందని తెలంగాణ నుంచి మార్పు రావాలని ఎలాంటి ప్రలోభాలకు పార్టీలకు లొంగకుండా బార్ కౌన్సిల్ మెంబర్ లుగా బీసీ అడ్వకేట్లనులను గెలిపించాలని కోరారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసు.. హరీష్‌రావుకు సుప్రీంకోర్టు క్లీన్ చిట్

### కాంగ్రెస్ పాలకుల వేధింపులు అంగీకారయోగ్యం కాదు: వద్దిరాజు రవిచంద్ర



హైదరాబాద్, జనవరి 19 (వాయిస్ టుడే): ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రి, బీఆరచవతీతీచస్ సీనియర్ నేత హరీష్ రావుకు దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు స్పష్టమైన తీర్పుతో క్లీన్ చిట్ ఇచ్చిందని, అయినప్పటికీ ఆయనపై విచారణ పేరుతో నోటీసులు జారీ చేయడం తీవ్ర అభ్యంతరకరమని బీఆరచవతీతీచస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మండిపడ్డారు.

సుప్రీంకోర్టు స్పష్టమైన తీర్పు ఉన్నా కూడా కాంగ్రెస్ నాయకులు అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ, ప్రధాన ప్రతిపక్ష నేతలను వేధించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు స్పష్టంగా కనిపిస్తోందని ఆయన విమర్శించారు. చట్టాన్ని గౌరవించాల్సిన పాలకులు, న్యాయస్థానాల తీర్పులను కూడా లెక్కచేయకుండా రాజకీయ కక్ష సాధింపులకు దిగడం ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారిందన్నారు. కాంగ్రెస్ పాలకులు బెదిరింపులు, అక్రమ కేసుల బనాయింపులు, రాజకీయ వేధింపులకు పాల్పడుతున్నారని ఆరోపించిన వద్దిరాజు రవిచంద్ర, ఇలాంటి చర్యలకు బీఆరచవతీతీచస్ శ్రేణులు ఏమాత్రం భయపడవని స్పష్టం చేశారు. ప్రధాన ప్రతిపక్షంగా ప్రజలకు అండగా నిలబడి, ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ ముందుకు సాగుతామని ధీమా వ్యక్తం చేశారు.




## సైబరాబాద్ అడ్మిన్ డీసీపీగా బాధ్యతలు స్వీకరించిన టి. అన్నపూర్ణ, ఐపీఎస్

శేరిలింగంపల్లి, జనవరి 19 (వాయిస్ టుడే): సైబరాబాద్ అడ్మిన్ డిసిపిగా టి. అన్నపూర్ణ, ఐపీఎస్., బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె సైబరాబాద్ సీపీ ఎం. రమేష్, ఐపీఎస్.,ను మర్యాదపూర్వకంగా కలిశారు. 2007 లో డైరెక్ట్ డీఎస్పీగా ఎంపికైన అన్నపూర్ణ, 2013లో కన్ఫర్డ్ ఐపీఎస్ అయ్యారు. ఇంతకుముందు ఆమె విజిలెన్స్ అండ్ ఎన్?ఫోర్స్?మెంట్ ఎస్పీగా, ఇన్?చార్జ్ డీఐజీగా సేవలందించారు. వికారాబాద్ ఎస్పీగా, కరీంనగర్ అడిషనల్ ఎస్పీగా, పీటీసీ వరంగల్?లో, మంగళగిరి--గుంటూరు డీఎస్పీగా, చిత్తూరు అడిషనల్ డీసీపీగా విధులు నిర్వర్తించారు.

## ఫోటో జర్నలిస్టు విద్యాసాగర్ గుండెపోటుతో హఠాన్మరణం

### – సంతాపం ప్రకటించిన టీడబ్ల్యూజేఎఫ్



హైదరాబాద్... వాయిస్ టుడే (ప్రతినిధి):– సీనియర్ ఫొటో జర్నలిస్టు ఎం.విద్యాసాగర్ సోమవారం గుండెపోటుతో మృతి చెందారు. సూరారంలో నివాసం ఉంటున్న విద్యాసాగర్ పలు దినపత్రికల్లో ఫోటో జర్నలిస్టుగా పనిచేసి రిటైర్ అయ్యారు. ఆయన వయసు 62 సంవత్సరాలు. విద్యాసాగర్ కు భార్య ఇద్దరు కూతుళ్లు,ఒక కుమారుడు ఉన్నారు. ఫోటో జర్నలిస్టు విద్యాసాగర్ అకాల మరణం పట్ల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య విచారకరం వ్యక్తం చేస్తూ, సంతాపం తెలియజేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ.. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేద ప్రజలకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలి

### – యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. (వాయిస్ టుడే ప్రతినిధి ):– ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేద ప్రజలకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమవారం భూదాన్ పోచంపల్లి కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆసుపత్రిలో డాక్టర్లు, సిబ్బంది సమయానికి వస్తున్నారా అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలన్నారు. ప్రతి రోజు ఇన్ పేషెంట్ , ఔట్ పేషంట్ ఎంతమంది పేషంట్లు వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. గర్భిణీ స్త్రీలు చెకప్ కు ఎంతమంది వస్తున్నారని అడిగి తెలుసుకొని గర్భిణీ స్త్రీ తో కలెక్టర్ స్వయంగా ఫోన్ లో మాట్లాడి ఆమె యోగక్షేమాలు అడిగి తెలుసున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని పరీక్షలు అందుబాటులో ఉన్నాయని, ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లి డబ్బును వృథా ఖర్చు చేయరాదన్నారు. ప్రతి నెల ఎన్ని డెలివరీలు జరుగుతున్నాయని అడిగి తెలుసుకొని ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాల సంఖ్య పెరిగేలా సిబ్బంది కృషి చేయాలన్నారు. ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## డావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొన్న భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. (వాయిస్ టుడే ప్రతినిధి ):– డావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సు వరల్డ్ ఎకనామిక్ సమ్మిట్ లో తెలంగాణ రాష్ట్రం తరఫున భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వనితి ( శాంతి ) ఆధ్వర్యంలో నిర్వహించిన "ది మెరిడియన్ కలెక్టివ్ -- సబ్‌నేషనల్ కమిట్‌మెంట్ చార్టర్ ( దా.మెరీడియన్ కలెక్టివిటీ సబనేషనల్ ర్డినేషనల్ కమిట్మెంట్ చార్టర్ చాటర్ కార్యక్రమానికి హాజరై, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, పాలన, స్థిరమైన వృద్ధిపై రాష్ట్రం తీసుకుంటున్న కట్టుబాట్లను అంతర్జాతీయ వేదికపై ప్రతినిధ్యం వహించారు. ప్రపంచ దేశాల ప్రతినిధులు, విధాన రూపకర్తలు, పరిశ్రమల నాయకులతో కలిసి రాష్ట్రాల పాత్ర, ఉప-జాతీయ స్థాయిలో విధాన అమలు, ప్రజా ప్రయోజనాలపై సార్ధక చర్చలు జరిగాయి. ఈ సమావేశం ద్వారా తెలంగాణ రాష్ట్రానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు మరింత బలపడనుందని ఎంపీ తెలిపారు. డావోస్ వేదికపై తెలంగాణ ప్రగతి, పెట్టుబడుల అవకాశాలు, భవిష్యత్ అభివృద్ధి దిశలను ప్రపంచానికి పరిచయం చేయడం గర్వకారణమని ఆయన పేర్కొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలి

### – స్థానిక సంస్థల(రెవెన్యూ) అదనపు కలెక్టర్ భాస్కర్ రావు




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. (వాయిస్ టుడే ప్రతినిధి):– ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల(రెవెన్యూ) అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ భాస్కర్ రావు వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 29 అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించిపరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 20, పంచాయతీ శాఖ 3, గ్రామీణాభివృద్ధి శాఖ 2, ఎస్సీ వెల్ఫేర్,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్,మున్సిపాలిటీ, లేబర్ శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియజేశారు. వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆరచవతీతీచ జయమ్మ, ఆర్డీవో కృష్ణారెడ్డి, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణతో పాటు మానవత్వం చాటుకున్న సైబరాబాద్ పోలీసులు



శేరిలింగంపల్లి, జనవరి 19 (వాయిస్ టుడే): విధి నిర్వహణతో పాటు మానవత్వం కూడా చాటుకుంటూ ప్రజల మన్నలను పొందుతున్నారు తెలంగాణ పోలీసులు. వివరాలలోకి వెళితే... ఇంట్లో నుంచి బయటకు వచ్చి దారి తప్పిపోయి, దీనస్థితిలో రోడ్డుపై భిక్షమెత్తుతూ ఇబ్బందులు పడుతున్న ఊరడి లీలమ్మ (74) ఏళ్ల వృద్ధురాలిని కేపీహెచ్‌బీ పోలీసులు గుర్తించారు. మానవీయతతో స్పందించిన పోలీసులు ముందుగా ఆమెను సమీప వృద్ధాశ్రమంలో చేర్పించి భద్రత, సంరక్షణ కల్పించారు. అనంతరం ఆమె వివరాల ఆధారంగా రక్తసంబంధీకుల కోసం విచారణ చేపట్టి, దీనబంధు కాలనీలో నివసిస్తున్న ఆమె చిన్న కూతురు ప్రమీలను గుర్తించారు. అవసరమైన ధృవీకరణ అనంతరం ఈరోజు లీలమ్మను ఆమె కూతురికి క్షేమంగా అప్పగించారు. వృద్ధురాలిని కుటుంబానికి చేర్చిన పోలీసుల మానవీయ చర్యపై స్థానికులు, కుటుంబ సభ్యులు ప్రశంసలు వ్యక్తం చేశారు.




## జర్నలిస్టులు స్వేచ్ఛగా వార్తలు రాయాలి

ఖైరతాబాద్: గతంలో జర్నలిస్టులకు వార్తలు రాసేందుకు కొంత స్వేచ్ఛ ఉండేదని.. ఇప్పుడు ఆ పరిస్థితి లేదని మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు మీడియా సలహాదారుగా వ్యవహరించిన సంజయ్ బారు అన్నారు. స్వేచ్ఛగా వార్తలు రాయాలని సూచించారు. సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో వయోధిక పాత్రికేయ సంఘం ఆధ్వర్యంలో 'అనుభవాలు – జ్ఞాపకాలు' అనే అంశంపై నిర్వహించిన సమావేశంలో ఆయన అతిథిగా హాజరై మాట్లాడారు. జర్నలిస్టును అవుతాననుకుని లెక్చరర్‌గా, ఆర్థిక శాస్త్రవేత్తగా మారానన్నారు. ఆర్థిక రంగంలో జర్నలిస్టుగా పత్రికలు, టీవీ ఛానళ్లలో పనిచేసే అవకాశం దొరికిందన్నారు. జర్నలిస్టుగా ఎదురైన అనుభవాలను పంచుకున్నారు. కేంద్ర సమాచార మాజీ కమిషనర్? మాడభూషి శ్రీధర్, వయోధిక పాత్రికేయ సంఘం అధ్యక్షుడు దాసు కేశవరావు, మాజీ అధ్యక్షుడు ఉడయవర్లు, సీనియర్ పాత్రికేయులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌కు భారీ షాక్...

### ఉప్పల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ వీడుతున్న నేతలు, కార్యకర్తలు.. కాంగ్రెస్‌లో భారీ ఎత్తున చేరికలు

ఉప్పల్( వాయిస్ టుడే ప్రతినిధి ):– ఉప్పల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్‌కు భారీ షాక్ తగిలింది. రామంతాపూర్‌లో భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ లో చేరారు. రామంతాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో భారీ సంఖ్యలో చేరారు. పార్టీలో చేరిన వారికి పరమేశ్వర్ రెడ్డి, పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రజాపాలన నడుస్తుందని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల అమలతో అన్ని పార్టీల దృష్టి కాంగ్రెస్ వైపు మల్లిందన్నారు. కాంగ్రెస్ పార్టీ లోచేరినవారు,రామాంతపూర్ కు చెందిన తిరుమల నరసింగా రావు,(రాజు), కొత్రా రవి కుమార్. ఈ కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షులు రఫీక్ ,వల్లపు శ్రీకాంత్ యాదవ్, పెద్దిరాజు సందీప్, భాస్కర్,సాగ శ్రీధర్, బజాజ్ జగన్నాథ్ గౌడ్, ఆ కిటి ఆగం రెడ్డి, జిల్లు బురాన్, బుల్లెట్ అశోక్, జంగయ్య, మదన్ గౌడ్, రామంతపూర్ నాయకులు పాల్గొన్నారు.







# వాషింగ్టన్ డీసీలో ఘనంగా GMA సంక్రాంతి సంబరాలు

వాషింగ్టన్ డీసీ జనవరి 19 (వాయిస్ టుడే): అమెరికా రాజధాని వాషింగ్టన్ డీసీలోని ప్రముఖ Hyderabad House రెస్టారెంట్ వేదికగా GMA – గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రవాస మున్నూరు కాపు కుటుంబాలు పెద్ద సంఖ్యలో పాల్గొని పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. తెలుగు సంప్రదాయానికి ప్రతీకగా మహిళలు రంగురంగుల చీరల్లో, పురుషులు పంచెలు–కుర్తాలతో హాజరై కార్యక్రమానికి ప్రత్యేక శోభను చేకూర్చారు. సంక్రాంతి పండుగ ప్రాధాన్యతతో పాటు మున్నూరు కాపు సమాజ ఐక్యతపై GMA ప్రతినిధులు ప్రసంగించారు. పిల్లల కోసం నిర్వహించిన సంప్రదాయ ఆటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో చిన్నారుల నృత్యాలు, జానపద గీతాలు, తెలుగు సినిమా పాటలపై డ్యాన్సులు అలరించాయి.

Hyderabad House సంక్రాంతి ప్రత్యేక వంటకాలతో ఏర్పాటు చేసిన భోజనం ప్రవాసులకు స్వదేశీ పండుగ అనుభూతిని కలిగించింది. ఈ సందర్భంగా GMA గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా ఉన్న మున్నూరు కాపు సమాజాన్ని ఒకే వేదికపైకి తీసుకువచ్చి తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడమే సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు. త్వరలో వివిధ దేశాలలో కార్యక్రమలు నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. అలాగే, వాషింగ్టన్ డీసీలో ఇటీవల నిర్వహించిన GMA మహాసభను విజయవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించిన వాలంటీర్లను ఈ సందర్భంగా సాలువాలతో ఘనంగా సత్కరించి, మెమంటోలు ప్రదానం చేశారు. వారి సేవలను ప్రశంసిస్తూ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం వాషింగ్టన్ డీసీతో పాటు పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన మున్నూరు కాపు కుటుంబాల సహకారంతో ఘనంగా ముగిసింది.







# బీఆర్ఎస్ విజయఢంకా మోగించడమే లక్ష్యం





## - ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

కొత్తగూడెం, జనవరి 19 (వాయిస్ టుడే): బీఆర్ఎస్ రోజురోజుకూ మరింత బలోపేతం అవుతుండటాన్ని ఓర్వలేక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర విమర్శించారు. రాజ్యాంగబద్ధమైన ముఖ్యమంత్రి పదవిలో ఉండి హింసను ప్రోత్సహించేలా వ్యాఖ్యలు చేయడం తీవ్ర అభ్యంతరకరమన్నారు. సోమవారం కొత్తగూడెం తెలంగాణ భవన్‌లో బీఆరచవతీతీచస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావులతో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు పడిన బకాయిలపై రూపొందించిన బాకీ కార్డులు, మునిసిపల్ ఎన్నికల డోర్ స్టిక్కర్లను ఎంపీ రవిచంద్ర విడుదల చేశారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన ఎంపీ రవిచంద్ర, అనంతరం విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను తీవ్రంగా ఎండగట్టారు. అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీ కూడా కాంగ్రెస్ నాయకులు నెరవేర్చలేదని విమర్శించారు.

రైతులకు రూ.76,000 కోట్లు, ఆడబిడ్డలకు రూ.62,500 కోట్లు, వృద్ధులు×దివ్యాంగులకు రూ.50,000 కోట్ల చొప్పున బకాయిలు ఉన్నాయని తెలిపారు. కాలేజీకి వెళ్లే అమ్మాయిలకు స్కూటీలు, పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు తులం బంగారం వంటి హామీలు కాగితాలకే పరిమితమయ్యాయని అన్నారు. కౌలురైతులు, ఆటో కార్మికులు, నిరుద్యోగ యువతకు చేసిన వాగ్దానాలు నెరవేర్చకపోవడంతో కాంగ్రెస్ పాలనపై అన్ని వర్గాల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని పేర్కొన్నారు. పార్టీ విడుదల చేసిన డోర్ స్టిక్కర్లు, బాకీ కార్డులను గడపగడపకు తీసుకెళ్లి కాంగ్రెస్ సర్కార్ వైఫల్యాలను ప్రజలకు వివరించాలన్నారు.

ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో 40 శాతం పైగా సర్పంచులను గెలిపించుకున్నామని, అదే ఉత్సాహంతో ముందుకు సాగాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కొత్తగూడెం మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికలు ఎప్పుడొచ్చినా మొత్తం 60 డివిజన్లలో బీఆర్ఎస్ విజయఢంకా మోగించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేయదలచిన వారు పార్టీ జిల్లా కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని, సర్వే ఆధారంగా అభ్యర్థులను ఖరారు చేస్తామని తెలిపారు. ప్రజలతో నిత్య సంబంధాలు ఉన్నవారికి ప్రాధాన్యం ఇస్తామని, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి.రామారావు నిర్ణయించిన నాయకులకే టికెట్లు లభిస్తాయని చెప్పారు.

బీఆర్ఎస్‌లో గ్రూప్ రాజకీయాలకు తావులేదని, అందరూ పార్టీ అధినేత కేసీఆర్ నాయకత్వంలో ఐక్యంగా ఉన్నామని స్పష్టం చేశారు. పార్టీ శ్రేణులకు తాను 24 గంటలు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులకు స్టిక్కర్లు, బాకీ కార్డులు, ఓటర్ల జాబితాలు అందజేశారు. ఈ సందర్భంగా "జై తెలంగాణ జైజై తెలంగాణ", "వర్ధిల్లాలి కేసీఆర్ నాయకత్వం", "జిందాబాద్ బీఆర్ఎస్", "కారు గుర్తుకే మన ఓటు" నినాదాలతో తెలంగాణ భవన్ మార్మోగింది.

## ఇల్లందు మునిసిపల్ ఎన్నికల ప్రచారంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

### కారు గుర్తుకు ఓటేయాలని పిలుపు



ఇల్లందు, జనవరి 19:వాయిస్ టుడే : బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఇల్లందు మునిసిపల్ ఎన్నికల్లో పార్టీకి ఘన విజయం సాధించాలనే లక్ష్యంతో విస్తృత ప్రచారం నిర్వహించారు. కొత్తగూడెం తెలంగాణ భవన్‌లో పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన అనంతరం సోమవారం సాయంత్రం ఇల్లందు చేరుకున్న ఎంపీ రవిచంద్ర, పట్టణంలోని 1, 2, 4 వార్డుల్లో కాలినడకన ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బానోతు హరిప్రియ నాయక్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ దిండిగాల రాజేందర్‌తో పాటు పార్టీ నాయకులు రంగనాథ్, లక్కినేని సురేందర్, హరిసింగ్ నాయక్, ధన్ సింగ్ నాయక్, జే.కే. శ్రీనివాస్, జబ్బార్, అబ్దుల్ నబీ తదితరులు పాల్గొన్నారు. పార్టీ శ్రేణులు, మహిళలు, యువత, కార్మికులు, మైనారిటీలతో పాటు అన్ని వర్గాల ప్రజలు గులాబీ కండువాలు ధరించి జెండాలు చేతబట్టి ఉత్సాహంగా ప్రచారంలో పాల్గొన్నారు. కారు గుర్తుకు ఓటేయాలని కోరుతూ కరపత్రాలు పంపిణీ చేయడంతో పాటు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.



# కౌన్ బనేగా చైర్మన్ కుర్చీ
# పావులు కదుపుతున్న పార్టీల అభ్యర్థులు

## ప్రజల ఆశీర్వాదం ఎవరికి పార్టీల అభ్యర్థులక స్వతంత్ర అభ్యర్థులక?...



హుస్నాబాద్, వాయిస్ టుడే ప్రతినిధి జనవరి 19 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణ రాజకీయాలు రోజుకు ఒక మలుపు తిరుగుతున్నాయి. పట్టణంలోని 20 వార్డులు ఉండగా వాటిపై మాజీ కౌన్సిలర్లు నాయకులు గంపెడు ఆశలు పెట్టుకున్నారు కానీ అధికారులు వారి ఆశలపై చన్నీళ్లు చల్లారు అయితే చలికాలంలో వేడి రాజుకున్న తీరు చందంగా తయారైంది రిజర్వేషన్ మార్పులు కావడంతో వార్డులన్నీ గందరగోళంగా తయారయ్యాయి. అభ్యర్థులు గత సంవత్సరం కాలం నుండి వార్డులలో విస్తృతంగా ప్రచారం చేసుకుంటూ గ్రౌండ్ వర్క్ చేసుకున్నారు బలంగా నిర్ణయించుకున్నారు. కానీ అదృష్టమో దురదృష్టము రిజర్వేషన్ల మార్పుతో వారి రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థంగా మారింది. ఇప్పుడు ఏ వార్డులో పోటీ చేయాలి అనే సందేహం వాళ్ళ మదిలో మొదలైంది ఒకవేళ వేరే వార్డుకు వెళ్లి పోటీ చేస్తే ప్రజలు ఆశీర్వదిస్తారా లేక తిరస్కరిస్తారా అనే అనుమానం అభ్యర్థుల్లో బలంగా వినిపిస్తుంది. అయితే ప్రజలు కూడా ఈసారి యువతకు పట్టం కట్టాలని నిర్ణయించుకున్నట్టుగా మనకు అందిన సమాచారం మేరకు అంతేకాకుండా ఈసారి యువత ప్రతి వార్డులో ఎక్కువ సంఖ్యలో బరిలో దిగుతున్నట్టుగా సమాచారం స్పష్టంగా వ్యక్తం అవుతుంది ఇది ఏ పరిణామానికి దారితీస్తుందో వేచి చూడాల్సిన అవసరం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు అయితే అభ్యర్థులు గందరగోళంలో మునిగి తేలుతున్నారు అసలు వారి భవిష్యత్తు ఏంటి వార్డులు మారితే గెలిస్తే ఒక లెక్క ఓడిపోతే ఒక లెక్క ఇలాంటి పరిస్థితులు ఎదురైనందుకు బాధపడాలో సంతోషపడాలో తెలియని అయోమయంలో మునిగి తేలుతున్నారు. అయితే రిజర్వేషన్ల మార్పుతో ఒక్కొక్క వార్డులో దాదాపు ఆరు గురించి ఏడు మంది పైచిలుకు అభ్యర్థులు బరిలో ఉంటున్నట్టుగా మనకు అందిన సమాచారం అయితే గత పాలకుల యొక్క నిర్లక్ష్యం అభివృద్ధి పథకాల ప్రజలకుకు అందించడంలో విఫలమయ్యారని ఒక నిరాశ ప్రజల్లో స్పష్టంగా కనబడుతుందని ప్రజల్లో గుసగుసలు వినపడుతున్నాయి . అయితే హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ స్థానం ఎస్సీ రిజర్వేషన్ కావడంతో దాదాపు పోటీలో చాలామంది ఉన్నట్టుగా సమాచారం రిజర్వేషన్ వార్డులు తక్కువ సంఖ్యలో ఉండడంతో ఆసక్తిగల అభ్యర్థుల్లో ఆశలు రేకెత్తాయి అయితే ఎవరికి ఈ చైర్మన్ కుర్చీ దక్కుతుందో అనే చర్చ ప్రజల జరుగుతుంది కానీ అదృష్టం ఎవరిని వరిస్తుందో ఎవరు ఆ కుర్చీపై కూర్చునే బాకీ ఉందో అని ప్రజల్లో తీవ్రమైన చర్చ నడుస్తుంది అయితే పార్టీలు ఎవరికి వారు తమ యొక్క అభివృద్ధిని చెప్పుకుంటున్నాయి కాంగ్రెస్ పార్టీ రెండు సంవత్సరాలలో హుస్నాబాద్ పట్టణాన్ని అభివృద్ధి చేశామని ఓటు అడిగే హక్కు తమకే ఉందని మేము చేసిన అభివృద్ధి పనులే మమ్మల్ని గెలిపిస్తాయని కాంగ్రెస్ నాయకులు చెప్పుకుంటుంటే టిఆరచవతీతీచస్ నాయకులు మాత్రం 10 సంవత్సరాలలో మేము అభివృద్ధి చేశామని కాంగ్రెస్ ప్రభుత్వం కంటే ఎక్కువగా అభివృద్ధి చేస్తామని ప్రజలు మమ్మల్ని ఆశీర్వదిస్తారని చెప్పసాగారు మరి ఇందులో ఎవరు అభివృద్ధి చేశారు ఎవరు అభివృద్ధి చేయలేదుఅనే విషయంలో పట్టణ ప్రజలే ఒక నిర్ణయానికి రావాలని విశ్లేషకులు అంచనా హుస్నాబాద్ పట్టణ రాజకీయాలు ఏ మలుపు తిరుగుతాయో ఎలక్షన్ నోటిఫికేషన్ వచ్చేనాటికి ఎవరెవరు పోటీలో ఉంటారు ప్రజలు ఎవరిని ఎన్నుకుంటారు అనిప్రశ్నార్ధకంగా మారింది. పట్టణ రాజకీయాలు ఏ మలుపు తిరుగుతాయో ఏ అభ్యర్థి విజయం సాధిస్తాడు ఏ అభ్యర్థి కుర్చీ కైవసం చేసుకుంటారో ఎదురుచూడని తప్ప మరేమీ లేదని ప్రజల్లో గుసగుస నడుస్తుంది చూద్దాం రాజకీయాల్లో ఇప్పుడు ఇదే ట్రెండ్ గా మారింది ఎవరు గెలుస్తారో ఎవరు ఓడుతారో ఇదే హుస్నాబాద్ లో ఏ వార్డు చూసినా ఏ వీధి చూసిన ఇదే ముచ్చట..

## అతివేగంతో స్తంభానికి బైక్ ఢీకొని గిరిజన యువకుడి దుర్మరణం

### హెల్మెట్ ధరించాలని పోలీసులు చెబుతున్న పాటించని వాహనదారులు



హుస్నాబాద్, వాయిస్ టుడే ప్రతినిధి జనవరి 19: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం పుల్ నాయక్ తండ గ్రామానికి చెందిన సాఫ్ట్వేరచవతీతీచద్యోగి బర్మావత్ మనోహర్ (27) తన వివిధ పనుల నిమిత్తం కరీంనగర్‌కు వెళ్లే గ్రామంలో అతివేగంతో కరెంటు పోల్ ఢీకొని మృతి చెందాడని స్థానికుల వివరణ అయితే వివరాల్లోకి వెళితే తండాకు చెందిన మనోహర్ ఇంజనీరింగ్ పూర్తి చేసి అమెరికాలో సాఫ్ట్వేర్ ఉద్యోగం చేసి గత మూడు నెలల క్రింద సొంత గ్రామానికి తిరిగి వచ్చి అనంతరం హైదరాబాదులో సొంతంగా సాఫ్ట్వేర్ కంపెనీ ప్రారంభించి నడిపిస్తున్నాడు అయితే పండగ సెలవులు కావడంతో ఊర్లో పండుగ జరుపుకుందాం అని సెలవుల నేపథ్యంలో సొంత ఇంటికి వచ్చాడా అని తెలిపారు అయితే మనోహర్ హుస్నాబాద్ నుంచి కరీంనగర్ కు వెళ్లే మార్గ మధ్యలో హుస్నాబాద్ సబ్ స్టేషన్ అవతల అదుపుతప్పి కరెంటు పోలుకు ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు అయితే వెంటనే 108 సిబ్బంది సంఘటన స్థలాన్ని చేరుకొని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు పది రోజుల్లో అమెరికా ప్రయాణం కావాల్సిన తమ కుమారునికి ఇలాంటి సంఘటన జరగడం చాలా బాధాకరమని తల్లిదండ్రులు కన్నీరు మున్నీరయ్యారు ఈ సంఘటనతో పుల్ నాయక్ తండా గ్రామంలో ఒక్కసారిగా విషాద ఛాయలు అలుముకున్నాయి.



## కొత్తగూడెం కార్పొరేషన్‌ను చేజిక్కించుకుంటాం

### అర్హులకే కాంగ్రెస్ టికెట్
### జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న
### కార్పొరేటర్ ఆశా వాహుల నుండి దరఖాస్తులు తీసుకున్న డీసీసీ

భద్రాద్రి కొత్తగూడెం (వాయిస్ టుడే) జనవరి 19: త్వరలో జరగనున్న కార్పొరేషన్ ఎన్నికల్లో అర్హులైన వారికి టికెట్ ఇచ్చి, వారిని గెలిపించి కార్పొరేషన్ పై కాంగ్రెస్ జెండా ఎగరేస్తామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి మంత్రులు తుమ్మల నాగేశ్వరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం ఎంపీ రామసహయం రఘు రాంరెడ్డి, సహకారంతో స్థానిక నాయకులను సమన్వయంతో కొత్తగూడెం కార్పొరేషన్ పై మూడు రంగుల జెండా ఎగరేస్తామన్నారు. సోమవారం జిల్లా పార్టీ కార్యాలయంలో కొత్తగూడెం కార్పొరేషన్ డివిజన్ లలో పోటీ చేసేందుకు ఉత్సాహంగా ఉన్న పలువురు నాయకుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు ఎంతమంది ఆశావాహులున్నప్పటికీ పోటీ చేసేది ఒక్కరే కాబట్టి, పార్టీ టికెట్ ఎవరికిచ్చిన వారి గెలుపు కోసం సమిష్టిగా కృషి చేద్దామమని పిలుపునిచ్చారు. డివిజన్ లో ఉండి నిరంతరం పనిచేసే వారికే ప్రాధాన్యత ఉంటుందని, కార్పొరేటర్, మేయర్ పీఠం గెలుపే లక్ష్యంగా పని చేయాలని ఆమె స్పష్టం చేశారు.



## వాసవి క్లబ్ అధ్యక్షుడిగా మేడిశెట్టి హరికృష్ణ

### వనిత క్లబ్ అధ్యక్షులుగా కల్వాల ప్రసన్న
### వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

మక్తల్ జనవరి 19 వాయిస్ టుడే ప్రతినిధి: మక్తల్ వాసవి క్లబ్, వనిత క్లబ్ 2026సంవత్సర నూతన కార్యవర్గంకు సంబంధించి మక్తల్ వాసవి క్లబ్ అధ్యక్షులు గా మేడిశెట్టి హరికృష్ణ, ప్రధాన కార్యదర్శిగా నరహరి తిరుపాల్ శెట్టి, కోశాధికారిగా తాళంపల్లి పవన్ కుమార్... మక్తల్ వనిత క్లబ్ అధ్యక్షులుగా కల్వల ప్రసన్న కిషోర్, ప్రధాన కార్యదర్శిగా కౌకుంట్ల నందిని శివ కుమార్, కోశాధికారిగా తాళంపల్లి రవళి పవన్ కుమార్ ను ఏకగ్రీవంగా తోటి సభ్యులచే ఎన్నుకున్నారు.

వీరి యొక్క1010 ఫామ్ పూర్తి చేసి వాసవి క్లబ్ ఇంటర్ నేషనల్ ఉపాధ్యక్షులు బిలకంటి జగదీష్ రాయచూర్,రీజియన్ చైర్మన్ శ్రీకర్,రీజనల్ సెక్రెటరీ నీలకంఠంకి ఇవ్వడం జరిగినది, క్లబ్ పెద్దలు నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. క్లబ్ పెద్దలు నూతన కార్యవర్గానికి క్లబ్ యొక్క కార్యక్రమ వివరాలు మరియు సేవలు సలహాలు సూచనలు చేసి 2026 లో మక్తల్ యొక్క క్లబ్బులు ఉన్నతమైన సేవలు అందించాలని తెలిపారు. నూతన కార్యవర్గ సభ్యులు అంగీకరించి వాసవి క్లబ్,వనిత క్లబ్ సేవలను కొనసాగిస్తామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు ఎన్నికైన వారికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ పెద్దలు కట్టా సురేష్ కుమార్ గుప్తా, మన్నాని కిరణ్ కుమార్ , మన్నాని నాగరాజు , తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ప్రశాంత వాతావరణంలో టెట్ పరీక్షలు

### భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం (వాయిస్ టుడే) జనవరి 19: టీజీ టెట్--2026 పరీక్షలు జిల్లాలో ప్రశాంత వాతావరణంలో సజావుగా కొనసాగుతున్నాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు.అబ్దుల్ కలాం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజికల్ సైన్సెస్ పరీక్షా కేంద్రంలో సోమవారం నిర్వహించిన పరీక్షకు మొత్తం 17 మంది అభ్యర్థులకు పరీక్ష కేటాయించగా, అందులో 12 మంది హాజరయ్యారు, 05 మంది గైర్హాజరయ్యారు. పరీక్షా ప్రక్రియ ఎలాంటి అవాంతరాలు లేకుండా స్మూత్?గా కొనసాగుతోందని కలెక్టర్ తెలిపారు. పరీక్షా కేంద్రంలో అభ్యర్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు, భద్రతా చర్యలు పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణలో పారదర్శకత, క్రమశిక్షణను కచ్చితంగా పాటిస్తూ అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. టీజీ టెట్- 2026 పరీక్షలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం సమర్థవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తోందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్పష్టం చేశారు.



## ఎంపీడీవో వంశీధర్ ఆధ్వర్యంలో సర్పంచ్‌లకు ఘన సన్మానం

మాద్గులపల్లి జనవరి 20 (వాయిస్ టుడే) : ఇటీవల నూతనంగా ఎన్నికైన మాడుగులపల్లి మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులకు ఎంపీడీవో వంశీధర్ మండల కేంద్రంలోని వివిస్ గార్డెన్స్ లో శాలువా కప్పి పూలదండలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం గాంధీజీ కలలుగన్న స్వరాజ్యం కోసం ప్రతి ఒక్క సర్పంచులు కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ సందర్భంగా పలువురు సర్పంచులు మాట్లాడుతూ రాజకీయ అతీతంగా గ్రామ కార్యదర్శులు మండల స్థాయి అధికారులు మా యొక్క గ్రామ అభివృద్ధి కోసం సహకారం అందించాలని విన్నవించారు ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ సర్పంచులు గ్రామ కార్యదర్శులు పలువురు పాల్గొన్నారు. ఈ యొక్క కార్యక్రమానికి ఏ యొక్క మండల స్థాయి అధికారులకు పత్రికా విలేకరులకు గాని సమాచారం లేకపోవడం శోచనీయం. సమోసా ఛాయ్ లతో ముగించారు. గుట్టు సప్పుడు కాకుండా ఎలాంటి సమాచారం లేకుండా సన్మానం చేయడం పట్ల మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## వీరవల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐగా సత్యం సురేష్



హనుమాన్ జంక్షన్: గన్నవరం గన్నవరం డివిజన్ హనుమాన్ జంక్షన్ సర్కిల్ లోని వీరవల్లి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్‌గా సత్యం సురేష్ సోమవారం సాయంత్రం పదవీ బాధ్యతలు చేపట్టారు. 2024-25 బ్యాచ్ కు చెందిన సురేష్ అనంతపురం లో ట్రైనింగ్ అనంతరం కృష్ణాజిల్లా కంకిపాడు పోలీస్ స్టేషన్ లో ట్రైనీ ఎస్ ఐ గా పనిచేశారు.సురేష్ స్వగ్రామం రాజమండ్రి దగ్గర సీతానగరం.పదవీ బాధ్యతలు స్వీకరించిన సురేష్ సాంప్రదాయం ప్రకారం హనుమాన్ జంక్షన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్. రమేష్ ను కలుసుకున్నారు. గత సంవత్సరంన్నర కాలంగా పనిచేసిన ఎస్ ఐ ఎం. శ్రీనివాస్ గన్నవరం బదిలీ అయ్యారు.

## హర్ష సాయి గన్నవరంలో సందడి

కృష్ణా జిల్లా-గన్నవరం: ప్రముఖ యూట్యూబర్ హర్ష సాయి గన్నవరం లో సందడి చేశారు మోక్షశ్రీ అనే చిన్నారిది మొదటి పుట్టినరోజు సందర్భంగా స్వయంగా శుభాకాంక్షలు చెప్పేందుకు గన్నవరంలోని వారి స్వగృహానికే విచ్చేశారు. చిన్నారికి కాసేపు సరదాగా గడిపిన అనంతరం కుటుంబ సభ్యులతో ముచ్చటించారు.



# రాష్ట్రవ్యాప్తంగా ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు ప్రారంభం



కృష్ణా జిల్లా-గన్నవరం నిడమానూరు : ఆంధ్రప్రదేశ్ పశువర్ధక శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా 12 రోజుల పాటు నిర్వహించే ఉచిత పశు ఆరోగ్య శిబిరాల కార్యక్రమం ప్రారంభమైంది. విజయవాడ రూరల్ నిడమనూరు గ్రామంలో రాష్ట్ర వ్యవసాయ, పశువర్ధక శాఖ మంత్రి అచ్చన్నాయుడు, ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుతో కలిసి ఈ శిబిరాలను ప్రారంభించారు. ఈ నెల 31 వరకు కొనసాగే ఈ శిబిరాల్లో పశువులకు వైద్య చికిత్సలు, నట్టల నివారణ మందుల పంపిణీ, గర్భకోశ వ్యాధి నిర్ధారణ, టీకాల పంపిణీతో పాటు శాస్త్రీయ పశు పోషణపై రైతులకు అవగాహన కల్పించనున్నారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చన్నాయుడు మాట్లాడుతూ, రాష్ట్రంలో 60 శాతం మంది వ్యవసాయం, అనుబంధ రంగాలపైనే ఆధారపడి ఉన్నారని, ముఖ్యంగా వేలాది మంది మహిళలు పశుపోషణ ద్వారా జీవనోపాధి పొందుతున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం పాడి రంగాన్ని నిర్లక్ష్యం చేసిందని విమర్శించిన ఆయన, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పశువర్ధక శాఖపై ప్రత్యేక దృష్టి సారించి ఆగిపోయిన పథకాలను పునరుద్ధరిస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం చెల్లించని రూ.150 కోట్ల పశువుల ఇన్సూరెన్స్ బకాయిలను తమ ప్రభుత్వం విడుదల చేసిందని, ప్రస్తుతం పశువులకు మూడేళ్ల ఇన్సూరెన్స్?తో పాటు 50 శాతం సబ్సిడీపై దాణా అందిస్తున్నామని చెప్పారు. అలాగే, అంతరించిపోతున్న ఒంగోలు జాతి పశువులకు పునర్వైభవం తీసుకువస్తామని, ఖాళీగా ఉన్న వెటర్నరీ డాక్టర్లు, సిబ్బంది నియామకంపై త్వరలోనే ముఖ్యమంత్రితో చర్చించి ప్రకటన చేస్తామని హామీ ఇచ్చారు. ఎన్టీఆర్ యూనివర్సిటీ ప్రహరీ కి వచ్చే బడ్జెట్ లో నిధులు కేటాయించి ఎమ్మెల్యే యార్లగడ్డ తో కలసి శంకుస్థాపన చేస్తానని స్పష్టం చేశారు. అనంతరం గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ, తన నియోజకవర్గంలో ఈ కార్యక్రమం ప్రారంభించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. గన్నవరం నియోజకవర్గంలో పశు పోషణ రంగం అత్యంత కీలకంగా ఉందని, ముఖ్యంగా యాదవ సోదరుల జనాభా అధికంగా ఉండటం వల్ల రాష్ట్రంలోనే ఇక్కడ పశువుల సంఖ్య ఎక్కువగా ఉందని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాల కేంద్రాల స్థాపన ద్వారా పాడి రైతులకు ఆర్థిక భరోసా కల్పించిన మాజీ మంత్రి కాకాని వెంకటరత్నం సేవలను ఆయన స్మరించుకున్నారు. అయితే, ప్రస్తుతం గన్నవరంలోని ఎన్టీఆర్ వెటర్నరీ కళాశాల దుస్థితిపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ప్రహరీ గోడలు కూడా లేని ఆ కళాశాల అభివృద్ధికి వెంటనే నిధులు మంజూరు చేయాలని మంత్రి అచ్చన్నాయుడికి విజ్ఞప్తి చేశారు. తాను స్వతహాగా పశు ప్రేమికుడినని, ఎన్నో తరాలుగా ఒంగోలు జాతి ఆవులను సాగు చేస్తున్నానని చెబుతూ.. ప్రస్తుతం ఈ విశిష్ట జాతి మనుగడ ప్రశ్నార్థకమవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా, ముఖ్యంగా బ్రెజిల్ వంటి దేశాల ఆర్థిక వ్యవస్థను మార్చిన మన ఒంగోలు జాతి గిత్తలు, మన రాష్ట్రంలో మాత్రం కేవలం పేపర్లకే పరిమితమవుతున్నాయని అన్నారు. ట్రాక్టర్ల వాడకం పెరగడం, పాలు తక్కువ ఇస్తాయనే నెపంతో ఈ ఆవులను అమ్ముతుండటం వల్ల వీటి సంఖ్య గణనీయంగా తగ్గిపోయిందని తెలిపారు. ఒంగోలు జాతిని కాపాడుకోవడానికి కర్ణాటక, రాజస్థాన్ తరహాలో ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేయాలని, రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా వచ్చే ఆదాయంలో కొంత శాతాన్ని పశువుల సంరక్షణకు కేటాయించాలని మంత్రిని కోరారు. ఒంగోలు జాతి ఆవులు బంగ్లాదేశ్ వంటి దేశాలకు అక్రమంగా రవాణా కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, ఈ జాతిని కాపాడితే పశుపోషణ రంగ చరిత్రలో అచ్చన్నాయుడి పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని యార్లగడ్డ వెంకట్రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు వీరంకి గురుమూర్తి, గన్నవరం ఏఎంసీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు, గన్నవరం నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త చలమలశెట్టి రమేష్, బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి, టిడిపి నాయకులు గొడ్డళ్ల చిన్న రామారావు, బండి వెంకట్రావు (నాని), దయాల రాజేశ్వరరావు, గూడపాటి తులసి మోహన్, కోనేరు నాగేంద్ర కుమార్, గుజ్జర్లపూడి బాబురావు, మూల్పూరి సాయి కళ్యాణి, ఆళ్ల వెంకట గోపాలకృష్ణా రావు, వేగిరెడ్డి పాపారావు, గరిమెళ్ళ నరేంద్ర, మొవ్వ వెంకటేశ్వరరావు, బొప్పన హరికృష్ణ, చింతల అప్పారావు, పొదిలి లలిత, మేడేపల్లి రమ, పరుచూరి నరేష్, నెక్కంటి శ్రీదేవి, దాసరి మహేష్, బొమ్మ సామి అరుణకుమారి, నబిగాని కొండయ్య, అద్దేపల్లి సాంబశివ నాగరాజు, అడుసుమిల్లి నవీన్, కానూరు యుగంధర్, కొల్లా ఆనంద్, పుట్టా సురేష్, మొవ్వ వేణుగోపాల్, గండికోట సీతయ్య, తుపాకుల శివలీల, సర్నాల బాలాజీ, చాగంటిపాటి వెంకటకృష్ణ, కొమ్మారెడ్డి రాజేష్, మోర్ల నాగబాబు, నిమ్మకూరు మధు, షేక్ కరీముల్లా, కోనేరు సుభాకర్, మాదల నాని, జాస్తి భూపతి, పాలడుగు రత్నాకర్ రావు, కొణతం పోతురాజు, మణిమాల వెంకట అప్పారావు, పడమట రంగారావు, బిజెపి నాయకులు కురుమద్దాలి ఫణి కుమార్, కానూరి శేషు మాధవి, నాదెండ్ల మోహన్, ఉయ్యూరు వెంకటేశ్వరరెడ్డి, జనసేన పార్టీ నాయకులు పొదిలి దుర్గారావు, మేకల స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకం

## పల్లెల్లో పర్యాటక అభివృద్ధితో ఆర్థిక ప్రగతి సాధ్యం

### గ్రామపంచాయతీ సర్పంచుల శిక్షణ తరగతుల్లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జనవరి 19: గ్రామాల సమగ్ర అభివృద్ధిలో గ్రామపంచాయతీ సర్పంచుల పాత్ర అత్యంత కీలకమని, ప్రభుత్వం అందిస్తున్న నిధులను నియమ నిబంధనలకు అనుగుణంగా సక్రమంగా వినియోగించి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సర్పంచులకు పిలుపునిచ్చారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ సర్పంచుల కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని డాక్టర్ మన్మోహన్ సింగ్ ఇన్?స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (కెఎసచవతీతీచం ఓల్డ్ క్యాంపస్)లో ఏర్పాటు చేయగా, జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని మొత్తం 471 మంది గ్రామపంచాయతీ సర్పంచులకు ఈ శిక్షణ కార్యక్రమాన్ని విడతల వారీగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ తరగతులు

19-01-2026 నుండి 23-01-2026 వరకు, 03-02-2026 నుండి 07-02-2026 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు.

సోమవారం ప్రారంభమైన తొలి విడతలో భాగంగా జిల్లాలోని 14 మండలాలకు చెందిన 237 మంది నూతన గ్రామపంచాయతీ సర్పంచులకు శిక్షణ కార్యక్రమం ప్రారంభమైందని అధికారులు తెలిపారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులకు గ్రామ పాలన, పరిపాలన విధానాలపై సమగ్ర అవగాహన కల్పించడమే ఈ శిక్షణ కార్యక్రమాల లక్ష్యమని అన్నారు. శిక్షణలో భాగంగా పంచాయతీ రాజ్ చట్టం, గ్రామ పాలనలో పాటించవలసిన విధులు, గ్రామాభివృద్ధి కార్యక్రమాల అమలు విధానం, సర్పంచుల బాధ్యతలు, కర్తవ్యాలపై సవివరంగా అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా గ్రామపంచాయతీలకు అందే వివిధ అభివృద్ధి పథకాల నిధులను సక్రమంగా వినియోగించుకుని, ప్రజల మౌలిక అవసరాలైన తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, విద్యుత్, ఆరోగ్యం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సర్పంచులకు సూచించారు. గ్రామాల్లో మంచినీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, అలాగే రోడ్లు, వీధిదీపాలు, విద్యుత్ స్తంభాలు, పబ్లిక్ టాయిలెట్లు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న నిధులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు. ప్రతి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక వసతులు సక్రమంగా ఉన్నాయా లేదా సర్పంచులు నిరంతరం పర్యవేక్షించాలని, చిన్నారులు, బాలింతలకు పోషకాహారం సముచితంగా అందుతున్నదీ లేనిదీ పరిశీలించాలని సూచించారు. అలాగే అక్షరాస్యత పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.

పోస్ట్ ఆఫీస్‌లో ఖాతా తెరిచి సంవత్సరానికి రూ.500 చెల్లిస్తే ఇన్సూరెన్స్ లభించే ఎన్ఎస్‌పీఎస్ (ఎనచవతీతీచస్పిఎస్) పథకంలో గ్రామస్తులు చేరేలా సర్పంచులు ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ పథకం ద్వారా కుటుంబ పెద్ద మరణించిన సందర్భంలో అంత్యక్రియల నిమిత్తం రూ.20,000 ఆర్థిక సహాయం లభిస్తుందని వివరించారు. జిల్లాలో అనేక అందమైన పర్యాటక ప్రాంతాలు ఉన్నప్పటికీ సరైన ప్రచారం లేక అభివృద్ధికి దూరంగా ఉన్నాయని అన్నారు. ప్రతి సర్పంచ్ తమ గ్రామాల్లోని పర్యాటక ప్రదేశాలు, సహజ వనరులు, విశిష్టతలను విస్తృతంగా ప్రచారం చేస్తే అవి పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చెంది గ్రామాల ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని తెలిపారు. సర్పంచులు కేవలం పంచాయతీ శాఖకే పరిమితం కాకుండా,గ్రామపంచాయతీలో జరిగే ప్రతి పనిలో అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని చొరవ తీసుకొని గ్రామాభివృద్ధికి నాయకత్వం వహించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

అలాగే ప్రతి గ్రామంలో ఇప్ప, ఇప్పపువ్వు చెట్ల పెంపకాన్ని ప్రోత్సహించాలని, దీని ద్వారా లక్షల రూపాయల ఆదాయం వచ్చే అవకాశముందని తెలిపారు. పశుసంపద పెంపుదలతో పాటు మేత సంపద సృష్టి జరిగి ప్రభుత్వ సబ్సిడీలు కూడా లభిస్తాయని వివరించారు. గ్రామాల్లోని 18 నుంచి 20 సంవత్సరాల లోపు నిరుద్యోగ యువతపై ప్రత్యేక దృష్టి సారించి, జిల్లా యంత్రాంగం నిర్వహించే ఇంటర్వ్యూలు, ఉపాధి అవకాశాలకు వారిని ప్రోత్సహించాలని, యువతను ప్రయోజకులుగా మార్చే దిశగా సర్పంచులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, డీపీఓ సుధీర్, శిక్షణ డీపీఓ అనూష, డీఎల్పీఓలు ప్రభాకర్, రమణ, టీజీఐఆర్డీ సెంటర్ హెడ్ సుభాష్ చంద్ర గౌడ్, ట్రైనర్లు బస్సింగ్, రవీందర్ రెడ్డి, సునీల్ కుమార్, ముత్యాలరావు, హజ్రత్ వలి, ఏపీవో రంగ, ఎస్‌బీఎం రేవతి, డిటిఎం సందీప్, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ రిజర్వేషన్ల కుట్రపై నల్లమోతు సిద్ధార్థ గర్జన



**మిర్యాలగూడలో ప్రజాస్వామ్యం ఖూనీ..**

**అధికార పార్టీ చిల్లర రాజకీయాలకు కాలం చెల్లింది**

మిర్యాలగూడ జనవరి 20 (వాయిస్ టుడే ప్రతినిధి): మిర్యాలగూడ మున్సిపల్ రిజర్వేషన్ల ప్రక్రియపై బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య ప్రకటన విడుదల చేశారు.

**ఒక సామాజిక వర్గాన్ని లక్ష్యంగా చేసుకున్న కుట్ర:**

మిర్యాలగూడ రాజకీయాల నుంచి ఒక నిర్దిష్ట సామాజిక వర్గాన్ని పూర్తిగా తుడిచిపెట్టాలనే దుర్మార్గపు ఆలోచనతోనే ఈ రిజర్వేషన్లు రూపొందించారు. ఇది ముమ్మాటికీ పథకం ప్రకారం చేస్తున్న అణచివేత చర్య. ఒక వర్గంపై మీకున్న కక్షను రిజర్వేషన్ల రూపంలో చూపిస్తారా?

**అంకెల గారడీ – బట్టబయలైన బండారం:**

జనాభా లెక్కలకు, ఓటర్ల జాబితాకు పొంతన లేకపోవడం సిగ్గుచేటు. జనాభా కంటే ఓటర్లు ఎక్కువ ఎలా ఉంటారు?

ఒక వార్డులో జనాభా 1550 ఉంటె ఓటర్ల సంఖ్య 1814 గా చూపించారు.

ఇంకొక వార్డులో 1809 జనాభా ఉంటె ఓటర్ల సంఖ్య 2019 గా చూపించారు

మరియొక వార్డులో 1233 జనాభా ఉంటె ఓటర్ల సంఖ్య 1721 గా చూపించారు

ఇంకొక వార్డులో 1468 జనాభా ఉంటె ఓటర్ల సంఖ్య 1740 గా చూపించారు

ఇంకొక వార్డులో 1570 జనాభా ఉంటె ఓటర్ల సంఖ్య 2066 గా చూపించారు

అధికార అండతో మీరు ఎన్ని గందరగోళాలు సృష్టించినా.. వాటన్నింటినీ చిత్తు చేసే ప్రణాళికలు మా నాయకులు, మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు గారి వద్ద సిద్ధంగా ఉన్నాయి. మీ కుతంత్రాలను తిప్పికొట్టే సత్తా మాకుంది. పట్టణ ప్రజలు అమాయకులు అనుకోవద్దు, తప్పుడు రిజర్వేషన్లతో గెలవాలనుకునే మీ నీచ రాజకీయాలకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారు. మీరు ఎన్ని జిమ్మిక్కులు చేసిన,ఎటువంటి పరిణామాలు సృష్టించిన మిర్యాలగూడ మున్సిపాలిటి ఎన్నికల్లో మీకు కర్రు కాల్చి వాత పెట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

## మహాత్మ గాంధీజాతీయ ఉపాధి హామీ పనులు ప్రారంభించిన తుమ్మనపల్లి సర్పంచ్ షైక్ నజియా అంజూమ్ సోహెల్



ఝరాసంగం జనవరి19 (వాయిస్ టుడే): ఝరాసంగం మండల కేంద్రమైన తుమ్మనపల్లి గ్రామంలో మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం. పనులు తుమ్మనపల్లి సర్పంచ్ ప్రారంభించారం ఎన్.ఆర్.ఈ.జి.ఎస్. క్రింద.ఉపాధి పనులను సర్పంచ్ షైక్ నజియా అంజూమ్ సోహైల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామంలో జాబ్?కార్డ్ కలిగిన ప్రతి ఒక్కరూ ఉపాధి హామీ పథకం సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి నవాజ్ రెడ్డి , నాయకులు వెంకట్ రెడ్డి , ఆశప్ప , సుభాన్ రెడ్డి, వలీ పాషా, ఖాజా, మరియు ఫీల్డ్ అసిస్టెంట్ అనిల్ కుమార్, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## ఏరియా ఆధ్వర్యంలో డబ్ల్యూ పిఎస్ & జి ఏ వార్షికోత్సవ వేడుకలు



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జనవరి 19: కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో ఆర్‌సిఓఏ క్లబ్, రుద్రంపూర్ నందు మంగళవారంన సాయంత్రం 07.00 గంటలకు డబ్ల్యూ పిఎస్ఢ జి ఏ వార్షికోత్సవం నిర్వహించుకోబడునని కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో డబ్ల్యూ పి ఎస్ ఢ జిఏలో భాగంగా నిర్వహించిన డెపార్ట్మెంటల్ క్రీడలలో పాల్గొని గెలుపొందిన క్రీడాకారులకు క్రీడామణులకు బహుమతులు బహుకరించబడునని కావున డిపార్ట్మెంట్ క్రీడాలలో పాల్గొని విజేతలుగా గెలుపొందిన క్రీడాకారులు క్రీడామణులు డబ్ల్యూ పి ఎస్ఢ జిఏ వార్షిక దినోత్సవ వేడుకలలో పాల్గొన్ని వారికీ కేటాయించిన బహుమతులను తీసుకోవాలని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు పత్రికా ప్రకటనలో భాగంగా తెలియజేయడం జరిగింది.



## సర్పంచ్ ల సన్మానం దేనికి

**అంత అవసరమా అంటున్నా మండల ప్రజానీకం...**

**కాసుల కోసమే నా అని మండల మండిపాటు**

మాడ్గులపల్లి జనవరి 20(వాయిస్ టుడే): సర్పంచుల సన్మానం దేనికని ముక్కున వేలేసుకుంటున్న మండల ప్రజానీకం. దొంగలు పడ్డ ఆరు నెలలకు అన్న చందంగా సోమవారం మండల కేంద్రంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో స్థానిక మండల అధికారి హుటాహుటిన కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల వివిధ రకాలుగా గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇట్టి కార్యక్రమానికి మరో స్థాయి మండల స్థాయి అధికారులు ఎవరిని ఆహ్వానించకుండా తానే ఏకపక్షంగా నిర్వహించడం సబబు కాదని వివిధ మండల స్థాయి సంబంధిత అధికారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని మండల ప్రజల వినికిడి. నాకు మించిన అధికారి మండలంలో లేరంటూ అహం వ్యక్తం చేస్తున్నారని వివిధ అధికారుల ఆగ్రహం. నేరుగా పరీక్ష రాసి ఉన్నతమైన స్థానంలో ఉన్నానని కోణంలో ఆ అధికారి ఉన్నట్లు సమాచారం. సర్పంచుల సన్మానం కార్యక్రమం నిర్వహించిన ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో మాడ్గులపల్లి మండల కేంద్రానికి చెందిన ఓ వ్యక్తి దశ దిన కర్మ కార్యక్రమం ఉన్నప్పటికీ అధికారిని అనే అహంకారంతోఅయొక్క కార్యక్రమానికి ఇబ్బంది గా మారారు అని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఏదేమైనా ఆ అధికారి వచ్చినప్పటి నుండి మిగతా అధికారులపై అహం జులుం ప్రవర్తిస్తున్నాడని ఆరోపణ లు వ్యక్తమవుతున్నాయి. కాసుల కోసమే ఈ కార్యక్రమం నిర్వహించాలని మండల ప్రజలు మండి పడుతున్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు



మక్తల్ జనవరి 19 : మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని 6.వ వార్డుకు చెందిన ఎరుకలి శివరాజ్ ఆధ్వర్యంలో చందాపురం గ్రామానికి వివిధ పార్టీలకు చెందిన చెందిన 20 మంది కార్యకర్తలు సోమవారం నాడు స్థానిక మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ మక్తల్ మున్సిపాలిటీలో ఈసారి గులాబీ జెండాను ఎగరవేయాలని అన్ని వర్గాల ప్రజలు బిఆరచవతీతీచస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా నిలవాలని ఆయన కోరారు ఇచ్చిన మాట తప్పిన పార్టీకి బుద్ధి రావాలంటే ఎన్నికల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు మక్తల్ మున్సిపాలిటీని తీసుకువచ్చిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీకి దక్కుతుందని పార్టీకి ప్రజలు ఆదరణ ఇచ్చి పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్ పట్టణ అధ్యక్షుడు చిన్న హనుమంతు ప్రధాన కార్యదర్శి సందాపురం అశోక్ కుమార్ గౌడ్ తీర్మాలపూర్ కృష్ణ యాదవ్, సిరిపేరాములు ఆంజనేయులు గౌడ్, కుర్మన్నయాదవ్, దొడ్డి రామలింగం, సిరిపే మోనేష్, దొడ్డి గోవిందు, నాగరాజు గరాజు వాబీ,బాబు,నర్సింహా, ఎరుకలి ఉసేనప్ప తదితరులు పాల్గొన్నారు.



## మహిళ సంఘాల సభ్యులు రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

నిర్మల్ జిల్లా (వాయిస్ టుడే) ప్రతినిధి జనవరి 19 భైంసా లో మెప్మా సంఘాలకు 92లక్షల 62 వేల 329 రూపాయల రుణాలను అందజేసిన ఎమ్మెల్యే మహిళ సంఘాల సభ్యులు బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ సూచించారు.సోమవారం భైంసా మున్సిపల్ కార్యాలయం లో మెప్మా స్వయం సహాయక సంఘాల సభ్యులకు 92, 62,329 రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కును అందించిన సందర్భంగా మాట్లాడారు.బ్యాంక్ అప్పుల ను చెల్లెస్తూ అధికంగా రుణాలను తీసుకుంటు ఆర్థిక అభివృద్ధి సాధించాలని చెప్పారు. సంఘాల సభ్యులు రుణాలను చెల్లిస్తూ ప్రభుత్వం అందిస్తున్న రాయితీ లను సద్వినియోగం చేసుకోవాలన్నారు.. అనంతరం సబ్ కలెక్టర్ సాంకేత్ కుమార్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ముందుకు వెళ్లాలన్నా ఉద్దేశ్యం తో ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను అందిస్తుందన్నారు. కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావ్ పటేల్ తో పాటు పలువురు పాల్గొన్నారు.



## జిల్లా కేంద్ర గ్రంథాలయం భద్రాద్రికి కొల్లి ఫౌండేషన్ పుస్తకాల వితరణ మరువలేనిది

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జనవరి 19: జిల్లా కేంద్ర గ్రంథాలయం భద్రాద్రి కొత్తగూడెం నందు శాఖ గ్రంథాలయం ఇల్లందుకు ప్యూరిఫైడ్ వాటర్ ఫిల్టర్ ను రైటింగ్ పాడ్స్ వితరణగా ఇచ్చారు విద్యార్థిని విద్యార్థులు ఫౌండేషన్ కి కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా కాంపిటీటివ్ పరీక్షకు సంబంధించిన పుస్తకాలు కూడా వారు కోరి ఉన్నారు వారి కోరిక మేరకు చైర్మన్ పసుపులేటి వీరబాబు కొల్లి ఫౌండేషన్ వారికి తెలియజేశారు వారి కోరికను కాదనకుండా సహృదయంతో స్పందించిన కల్పన చౌదరి 15వేల విలువచేసే పోటీ పరీక్షకు సంబంధించిన పుస్తకాలను సోమవారం సాయంత్రం జిల్లా గ్రంథాలయంలో గ్రంథ పాలకురాలు జి మణి మృదుల కి అందజేశారు కల్పన మాట్లాడుతూ జీవితాంతం సేవా దృక్పథంతో నా జీవితాన్ని ఎంచుకున్నానని నా సాయశక్తుల పరిధిలో ఉన్నంతవరకు పోటీ పరీక్షకు సిద్ధమవుతున్న విద్యార్థిని విద్యార్థులకు తన వంతు సహాయం అందిస్తానని ఈ సహాయాన్ని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానంలో ఉండాలని గ్రంథాలయాలకు మంచి పేరు తేవాలని కోరారు గ్రంథ పాలకురాలు మృదుల మాట్లాడుతూ అన్ని దానముల కన్నా విద్యా దానం చాలా గొప్పదని ఎన్నో విధాలుగా కొన్ని ఫౌండేషన్ వారు సహాయ సహకారాలను అందిస్తూ నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన విద్యార్థినీ విద్యార్థులకు వెన్ను తట్టి ప్రోత్సహిస్తున్నందుకు వారికి గ్రంథాలయం తరుపున కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేశారు.



## మహిళా శక్తి సంబరాల్లో ఎమ్మెల్యే కూనం నేని సాంబశివరావు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జనవరి19: ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా కొత్తగూడెం క్లబ్ వేదికగా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా ఆధ్వర్యంలో కొత్తగూడెం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 864 మహిళా శక్తి సంఘాలకు 2,88,35,977 రూపాయల వడ్డీ లేని రుణాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని చైతన్యవంతులు కావాలని మహిళల కోసం సిపిఐ పార్టీ పోరాటం చేస్తుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్‌లో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న మూఢనమ్మకాలు..

### పట్టణంలో నాలుగు దిక్కుల ఎక్కడ చూసినా నిమ్మకాయలు కోడిగుడ్లు

హుస్నాబాద్, వాయిస్ టుడే ప్రతినిధి జనవరి 19 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణ ప్రజలు ఆదివారం వస్తే చాలు ఏం జరుగుతుందో అని భయాందోళనకు గురవుతున్నారు వివరాల్లోకి వెళితే పట్టణంలోని నాలుగు దిక్కుల ఉదయం పూట మూలలపై నిమ్మకాయలు కోడిగుడ్లు కొబ్బరికాయలు దర్శనమిస్తున్నాయి దీనితో రోడ్డుపై వెళ్లే బాటసారిలు వాహనదారులు భయాందోళన చెందుతున్నారు అంతేకాకుండా స్కూలు ప్రాంగణం ముందు ఈ వస్తువులు దర్శనం ఇవ్వడంతో తల్లిదండ్రులు పిల్లలను పాఠశాలలకి తీసుకెళ్లాలంటే భయపడుతున్నారు మరి ప్రజలను ఇంత భయభ్రాంతులకు గురి చేయడం మూఢనమ్మకాలను విశ్వసించడమే అని కారణం అని తెలుస్తుంది అయితే ప్రపంచం టెక్నాలజీ రంగంలో ముందు ముందుకు వెళ్లి మానవుడు అంతరిక్షంలోకి వెళ్లి తిరిగి వచ్చే ఆధునిక యుగంలో మనిషి ఖండాంతరాలు దాటి వెళుతున్నాడు కానీ పట్టణంలో ఇంకా మూఢనమ్మకాలు మూడు పువ్వులు ఆరు కాయలుగా విరసిల్లుతున్నాయని ప్రజల్లో తీవ్ర చర్చ నడుస్తుంది అయితే పట్టణ ప్రజల్లో ఆదివారం వస్తే చాలు ఏ రోడ్డు మీదకి వెళ్తే ఏ వస్తువులపై కాలు వేస్తే ఏం జరుగుతుందోనని భయం గా బ్రతుకుతున్నారు కాబట్టి అధికారులు పట్టణ చుట్టుపక్కల నలువైపులా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఇలాంటి సంఘటనలను పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని హుస్నాబాద్ పట్టణ ప్రజలు తమ ఆకాంక్షను వ్యక్తం చేస్తున్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
మంగళవారం 20 జనవరి 2026

# గన్నవరంలో ఘనంగా అన్న ఎన్టీఆర్ 30వ వర్ధంతి వేడుకలు



కృష్ణా జిల్లా-గన్నవరం: కొన్ని వర్గాలకే పరిమితమైన రాజకీయ అధికారాన్ని సామాన్యులకు చేరువ చేసిన మహానేత స్వర్గీయ నందమూరి తారక రామారావు అని ఏపీ ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ అన్నారు . గన్నవరం మండలం వెంకట నరసింహ పురంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు, మాజీ ఎమ్మెల్యేలు మూల్పూరి బాలకృష్ణ, దాసరి వెంకట బాలవర్ధన్ రావు తో కలిసి ఆవిష్కరించారు.అనంతరం నియోజక వర్గంలో పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వృద్ధులకు పండ్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్?లో రెండు రూపాయలకే కిలో బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టి, పేదవాడికి వరి అన్నం పెట్టిన దైవం ఎన్టీఆర్ అని కొనియాడారు. అలాగే, 1985లో ఆడబిడ్డలకు తండ్రి ఆస్తిలో సమాన హక్కు కల్పించిన చట్టాన్ని తెచ్చింది ఎన్టీఆర్ అనే అన్నారు. చట్టాన్ని ధిక్కరిస్తూ జగన్మోహన్ రెడ్డి తన సొంత చెల్లికి ఆస్తి ఇవ్వకపోవడం సిగ్గుచేటని, వెంటనే ఆమెకు తండ్రి ఆస్తిలో వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

గన్నవరం గాంధీబొమ్మ సెంటర్?లో ఎన్టీఆర్ కాంస్య విగ్రహం ఏర్పాటు పనులు త్వరలోనే పూర్తి చేస్తామని, దాని ఆవిష్కరణకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లేదా మంత్రి నారా లోకేష్ ను ఆహ్వానిస్తామని వెల్లడించారు. విగ్రహ ఏర్పాటుకు సహకరించిన నాయకులకు ఆయన ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యేలు మూల్పూరి బాలకృష్ణ, దాసరి బాలవర్ధన్ రావు మాట్లాడుతూ.. ఎన్టీఆర్ ఒక యుగపురుషుడని, సామాన్యులకు సైతం రాజకీయ అధికారాన్ని అందించిన ఘనత ఆయనదేనని కొనియాడారు. పార్టీ స్థాపించిన కేవలం తొమ్మిది నెలల్లోనే అధికారాన్ని చేజిక్కించుకుని, కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఎదిరించిన ధీశాలి ఎన్టీఆర్ అని అన్నారు. ఆయన చేతుల మీదుగా బి-ఫారమ్ అందుకుని ఎమ్మెల్యేలుగా ఎన్నికవ్వడం గర్వకారణమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ కళాపరిషత్ అధ్యక్షులు యన్.బి.యం మురళీకృష్ణ, గన్నవరం ఏ.యం.సి చైర్మన్ గూడవల్లి నరసింహారావు, మండల టిడిపి అధ్యక్షులు గూడపాటి తులసి మోహన్, కేసరపల్లి గ్రామ టిడిపి అధ్యక్షులు కోసూరి వెంకటేష్, టిడిపి నాయకులు దయాల రాజేశ్వరరావు, గొడ్డళ్ల చిన్న రామారావు, ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, మూల్పూరి సాయి కళ్యాణి, జాస్తి శ్రీధర్, మొవ్వ వెంకటేశ్వరరావు, బోడపాటి రవికుమార్, పుట్టా సురేష్, మేడేపల్లి రమ, కొండేటి వెంకటేశ్వరరావు, మోదుగుమూడి సత్యనారాయణ, గుజ్జర్లపూడి బాబురావు, షేక్ రఫీ, పాలడుగు మల్లిఖార్జునరావు, జొన్నలగడ్డ సుధాకర్, తిరువీధి నరేష్, అన్నే హరికృష్ణ, తంగిరాల శ్రీనివాసరావు, పడమట రంగారావు, నిమ్మకూరి మధు, జాస్తి మురళి, కాసర్నేని రంగబాబు, కొమ్మరాజు సుధీర్, కేసరపల్లి గ్రామ సర్పంచ్ చేబ్రోలు లక్ష్మీ మౌనిక, గండికోట సీతయ్య, కొమ్మారెడ్డి రాజేష్, చిన్నాల లక్ష్మీ నారాయణ, పడమటి రంగారావు, కలపాల కుమార్, కుందేటి చంద్రశేఖర్, మల్లారెడ్డి కిషోర్,దేవినేని సులోచన, ఆళ్ల దమయంతి, ఉయ్యాల మరియమ్మ, జాస్తి రేణుక, అన్నే జ్యోతి లక్ష్మీ, శివపార్వతి, దాసరి శ్వేత, చేబత్తిన సుజాత, పాలడుగు జ్యోతి, కొణతం పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం
### జహిరాబాద్ సీఐ శివలింగం



ఝురాసంగం, జనవరి 19 (వాయిస్ టుడే): జహీరాబాద్ నియోజకవర్గం భరత్ నగర్ ఎక్స్ రోడ్ వద్ద ఈరోజు సీఐ శివలింగం ఆధ్వర్యంలో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ శివలింగం మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని -సూచించారు. టూ వీలర్ నడిపే వారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు, అలాగే ఫోర్ వీలర్ వాహనాల్లో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ తప్పకుండా పెట్టుకోవాలని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని,డ్రింక్ అండ్ డ్రైవ్ చేస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ట్రాఫిక్ రూల్స్ అతిక్రమిస్తే 3000 రూపాయల నుంచి 10000 రూపాయల వరకు భారీ చలాన్లు విధిస్తామని తెలిపారు. ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యమని, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సీఐ శివలింగం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా వాహనదారుల్లో అవగాహన పెంచి ప్రమాదాలను తగ్గించాలనే ఉద్దేశంతో ట్రాఫిక్ చెకింగ్తో పాటు సూచనలు, హెచ్చరికలు జారీ చేసినట్లు తెలిపారు.



## నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సి కార్పొరేషన్ మాజీ చేర్మెన్ వై.నరోత్తం.

ఝురాసంగం జనవరి 19 (వాయిస్ టుడే): ఝురా సంఘం మండలం కుప్పానగర్ గ్రామంలో ఈ రోజు జరిగిన రాంపూర్ శేఖర్ నూతన గృహ ప్రవేశ కార్య క్రమంలో ఎస్సి కార్పొరేషన్ మాజీ చేర్మెన్ వై.నరోత్తం గారు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పండరీ నాథ్, మాజీ సర్పంచ్ శంకర్, జి. నర్సింలు, ఆర్.చంద్రప్ప, సంజీవ్,చెంగల్ జైపాల్, సంఘ మేశ్వర్, వహిద్ మియా,రాజశేఖర్,రమేష్, ఆర్.శిరోమణి, సురేష్,తదితరులు పాల్గొన్నారు.



## పరస్పర సహకార సంఘాలతో ప్రజలకు మేలు

వరంగల్ ( వాయిస్ టుడే ) జనవరి 19 : జిల్లాలో పరస్పర సహాయక సంఘాలు వాటిలో సభ్యులు గా ఉన్న వారికీ తక్కువ వడ్డీతో అప్పులను ఇస్తూ వారికీ ఆర్థిక అవసరాలు తీరుస్తున్నాయి.నగరం లోని పెరకవాడ లోని కాకతీయ పరస్పర సహాయక సహకార పరపతి సంఘం 1950ఏర్పడి 50 సంవత్సరాల నుండి 1950 సభ్యులతో సంఘం నడపబడుతున్నది. సోమవారం సంఘం అధ్యక్షులు ముత్తినేని శ్రీనివాస్ ఆధ్వర్యంలో మేడారం మహా జాతర సందర్భంగా ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ప్రతి సభ్యునికి వాటాదనం నుండి 10,000 రూపాయలను ఇచ్చుటకు సంఘ కార్యవర్గం తీర్మానము చేయడం జరిగింది. ఈ కార్యక్రమన్ని మంగళవారం నుండి ప్రారంభించి 1950 మంది సభ్యులకి 10000 రూపాయలను అందజేయనున్నారు .ఈ కార్యక్రమంలో గౌరవ సభ్యులు కార్యవర్గం అధ్యక్షులు ముత్తినేని శ్రీనివాస్ ,ఉపాధ్యక్షులు కొడకండ్ల దామోదర్, దేవులపల్లి సంపత్ ,ప్రధాన కార్యదర్శి అప్పని కృష్ణ, కార్యదర్శి కారుకూరి భాస్కర్, కోశాధికారి బత్తుల రమేష్ ,ఆర్గనైజర్ రాయబారపు భాస్కర్ మాదాసు రాజు, మార్త రాజు, ఎండి మొయినుద్దీన్, కార్యవర్గం కోడూరి రాజకుమార్, కూచన దయాసాగర్,పిట్ట సత్యనారాయణ, కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ఎస్సీ స్టడీ సర్కిల్ ఫౌండేషన్ కోర్సును సద్వినియోగం చేసుకోవాలి

**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

సిరిసిల్ల (వాయిస్ టుడే) జనవరి 19 : తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డు కులాల స్టడీ సర్కిల్, రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం లో నిర్వహించే 2025-26 సంవత్సరాని కి ఐదు (5) నెలల ఫౌండేషన్ కోర్సు ను సద్వినియోగం చేసుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డు కులాల స్టడీ సర్కిల్ ఫౌండేషన్ కోర్సు కరపత్రాలను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సోమవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర షెడ్యూల్డు కులాల స్టడీ సర్కిల్, రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నిర్వహించే 2025-26 సంవత్సరానికి ఐదు (5) నెలల ఫౌండేషన్ కోర్సును (రాష్ట్రస్థాయి అన్ని పోటీ పరీక్షలతో పాటుగా, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల కొరకు బ్యాంకింగ్, ఆర్.ఆర్ బీ, ఎస్.ఎస్.సీ అన్ని ఇతర పోటీ పరీక్షలు), భోజన వసతి సౌకర్యాలతో పాటు స్టడీ మెటీరియల్స్ అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లాకు చెందిన అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, దివ్యాంగ స్త్రీ/పురుష అభ్యర్థులు ఆన్లైన్లో ష్ట్రజూ:ౕ/ఙర్‌బఎఎఱఅతీఎశ్రీవ.ఎశీ.ఱఅ ఈ నెల 30-01-2026 వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.అన్ని వర్గాల అభ్యర్థులు కనీసం ఏదైనా జనరల్ లేదా ప్రొఫెషనల్ కోర్సులలో డిగ్రీ పూర్తి చేసిన వారై ఉండాలని, వార్షిక ఆదాయం మూడు లక్షలలోపు ఉండాలని తెలిపారు. కళాశాలల్లో అడ్మిషన్ కలిగి, చదువు కొనసాగిస్తున్న వారు, ప్రభుత్వ ఉద్యోగంలో ఉన్నవారు గాని దరఖాస్తు చేసుకోవద్దని స్పష్టం చేశారు. ప్రవేశ పరీక్ష 08-02-2026 రోజున నిర్ణీత సెంటర్ నందు ఆఫ్ లైన్ ద్వారా ఉ.11.00 గం. నుండి మ.1.00 గంటల వరకు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన వంద మంది అభ్యర్థులకు తేది:20-02-2026 నుంచి 19-07-2026 వరకు ఉచిత రెసిడెన్షియల్ కోచింగ్ ఇస్తా తెలిపారు. ఇతర వివరాలకు డైరెక్టర్ స్టడీ సర్కిల్ ఫోన్ నెంబర్ 8341387700 లో సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి రవీందర్ రెడ్డి, ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ మల్లేశం తదితరులు ఉన్నారు.

## రక్తదానం ఒక ప్రాణాన్ని నిలబడడానికి చేసే నిశ్శబ్దమైన మహోన్నత కార్యం



కృష్ణా జిల్లా-గన్నవరం: రక్తదానం ఒక ప్రాణాన్ని నిలబడడానికి చేసే నిశ్శబ్దమైన మహోన్నత కార్యమని, చదువుకున్న రోజుల్లో కళ్ళు ముందు రోడ్డు మీద జరిగిన ఎదురైన ఒక సంఘటన నా హృదయాన్ని కదిలించిందని,ఆ దృశ్యంతో మానవత్వం విలువను బోధించి, అవసరంలో ఉన్నవారికి ప్రాణదానం చేసే రక్తదానమే గొప్ప సేవ అని అర్థమయ్యేలా చేసిందని అప్పటి నుంచే రక్తదానం చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతూ ఎంతో మందిని రక్తదానం వైపు ప్రోత్సహించే గొప్ప అవకాశం నాకు లభించిందని హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్ అన్నారు. విజయవాడ కామినేని హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విజయవాడ కి చెందిన జాస్తి విజయలక్ష్మి కి సోమవారం నాడు వెంకట్ రక్తదానం చేశారు. ఈ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్ మాట్లాడుతూ దివ్యాంగులకు,పేదలకు వృద్ధులకు వితంతువులకు విద్యార్థులకు అండగా ఉండటమే కాకుండా గన్నవరం ప్రాంతంలో మానసిక దివ్యాంగుల కొరకు స్పందన మానసిక వికాస కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఉచితంగా విద్యా వైద్య రవాణా భోజన సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని ఆయన అన్నారు. సేవా కార్యక్రమాల్లో భాగంగా ఆపదలో ఉన్నవారికి 28 సార్లు రక్తదానం చేయడం ఎంతో సంతృప్తినిచ్చిందని ఇప్పటి వరకు 1000 పైగా రక్తదాతలను అవగాహన కల్పించి ప్రోత్సహించడం జరిగిందని వెంకట్ అన్నారు.రక్తదానం తెలియని ముఖానికి ఇచ్చిన జీవనవరమని,ఎవరో తెలియని వ్యక్తి ప్రాణం నిలవాలన్న ఒక్క ఆలోచనతో ముందుకు వచ్చిన రక్తదాతలు మానవత్వానికి అర్థాన్ని చెబుతున్నారని,ప్రమాదాలు, అత్యవసర చికిత్సలు, ప్రసవ సమయంలో రక్తం అవసరమైన వేళ, ఒకరి రక్తం మరొకరి జీవితంగా మారిందని వెంకట్ అన్నారు.

స్వలాభం ఆశించకుండా, ఎటువంటి ప్రతిఫలం కోరకుండా రక్తదానం చేస్తున్న దాతలు సమాజంలో ఇంకా మానవత్వం సజీవంగా ఉందని చాటుతున్నదని,అవసర సమయంలో రక్తం అందక ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు జరుగుతున్న ఈ కాలంలో, రక్తదానం ఒక నిశ్శబ్ద సేవగా నిలుస్తోందని,రక్తం ఇచ్చిన క్షణం తర్వాత దాత తన పనికి వెళ్లిపోతాడని, కానీ అతని రక్తం ఎవరి జీవితాన్నో నిలబెడుతుందని వెంకట్ పేర్కొన్నారు.మనిషి మనిషికి అండగా నిలిచినప్పుడే సమాజానికి నిజమైన అర్థం వస్తుందని, ప్రతి ఆరోగ్యవంతుడు ముందుకు వచ్చి రక్తదానం చేయడం ద్వారా మానవత్వాన్ని నిలుపుకోవాలని వెంకట్ పిలుపునిచ్చారు. రక్తదానం చేయడంలో ఇంకా ఎన్నో అపోహలు ఉన్నాయని అవి తొలగిపోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వెంకట్ అన్నారు. ఒకరికి సహాయం చేయడంలోనే జీవితానికి అర్థమని,పరోపకారం చేయని జీవితం వృథా అని,ఎన్నో ఇబ్బందులు ఎదురైనా,మన వల్ల ఒక్కరికి అయినా సహాయం,మేలు చేసామన్న తృప్తే ముందుకు సాగేందుకు శక్తినిస్తోందని వెంకట్ అన్నారు.



## తెలుగు జాతి గర్వించదగ్గ నాయకుడు ఎన్టీఆర్: యార్లగడ్డ వెంకట్రావ్

కృష్ణా జిల్లా-గన్నవరం : తెలుగు జాతికి ప్రపంచస్థాయి గుర్తింపు తెచ్చిన నాయకుడు ఎన్టీఆర్ అని ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా గన్నవరం నియోజకవర్గం ముస్తాబాద గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఘనంగా నివాళు లర్పించారు. విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం ఆయన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ ముస్తాబాద్ గ్రామంలో పోరంబోకు స్థలాల్లో నివసిస్తున్న 96 మంది పేదలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయించిన విషయాన్ని గుర్తు చేశారు. ఎన్టీఆర్ పేదల కోసం ప్రవేశపెట్టిన బియ్యం పథకాన్ని తర్వాత వచ్చిన ప్రభుత్వాలు కూడా రద్దు సాహసం చేయలేకపోయాయని అన్నారు. 1983 తర్వాత టీడీపీ పార్టీ కి ఎప్పుడు రాని మెజారిటీ ముస్తాబాద గ్రామంలో తనకు వచ్చిందన్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ గ్రామ అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీతో పాటు గ్రామంలో ఉద్యోగ, ఉపాధి కల్పన, మౌలిక సదుపాయాల మెరుగుదల వంటి సమగ్ర అభివృద్ధి పనులకు ప్రాధాన్యత కల్పిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గన్నవరం ఏఎంసీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు, గన్నవరం మండల టిడిపి అధ్యక్షులు గూడపాటి తులసిమోహన్, ముస్తాబాద గ్రామ టిడిపి అధ్యక్షులు కడియాల రాజశేఖర్, రాష్ట్ర టిడిపి కార్యదర్శి దొంతు చిన్నా, ముస్తాబాద గ్రామ సర్పంచ్ వేము రాధాకృష్ణ, ముస్తాబాద పి.ఎ. సి.ఎస్ చైర్ పర్సన్ మేడేపల్లి రమ, గన్నవరం ఎ.ఏం.సి డైరెక్టర్ పాలడుగు మల్లికార్జునరావు, టిడిపి నాయకులు బోడపాటి రవి, పిన్నిబోయిన, వెంకటేశ్వరమ్మ, కోనేరు రమామణి, అన్నే హరికృష్ణ, కొసరాజు సాయిరాం, కూరేటి వాసు, పాటిబండ్ల కిరణ్, బసవ పూర్ణయ్య, మాజీ ఎంపీటీసీ పొనుగుమాటి మేరీ కాంతమ్మ, దేవరపల్లి కోటేశ్వరరావు, బండి భాస్కర్, మల్లారెడ్డి కిషోర్, కోసూరి వెంకటేష్, కొరిమి సురేష్, సతీష్, మేడేపల్లి సురేష్, రాజా, రంజిత్, అనిల్, మణిమాల అప్పారావు, బోడా ధర్మారావు, యుగంధర్, బండారు కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో రాజీ లేదు

**- జిల్లా ఎస్పీ శ్రీ వి.విద్యాసాగర్ నాయుడు**



కృష్ణా జిల్లా-గన్నవరం: ప్రజా సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించి బాధితులకు న్యాయం అందించడమే లక్ష్యంగా కృష్ణా జిల్లా పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని జిల్లా ఎస్పీ శ్రీ వి.విద్యాసాగర్ నాయుడు, ఐపీఎస్. స్పష్టం చేశారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన "మీ కోసం" ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ స్వయంగా ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బాధితుల సమస్యలను శ్రద్ధగా విని, వారితో ముఖాముఖి మాట్లాడి, ఒక్కో ఫిర్యాదును సవివరంగా పరిశీలించారు. ప్రతి ఫిర్యాదుపై చట్టబద్ధంగా, నిష్పక్షపాతంగా విచారణ జరిపి, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని,ప్రజలు భయపడకుండా, ఎలాంటి సందేహం లేకుండా తమ సమస్యలను పోలీస్ శాఖ దృష్టికి తీసుకురావాలని పోలీస్ శాఖ ప్రజల సేవలోనే ఉందని తెలిపారు. స్వీకరించిన ఫిర్యాదులను తక్షణ చర్యల కోసం సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేసి పరిష్కారం చూపించాల్సిందిగా తెలిపారు. పెనమలూరు నుండి నవీన్ అనే వ్యక్తి వచ్చి తను తనతో కలిసి పని చేసే వ్యక్తితో తన తమ్ముడికి ఉద్యోగం గూర్చి అడగగా, కొంత మొత్తం కడితే ఉద్యోగం వస్తుందని నమ్మ పలికి తన వద్ద నుండి 3 లక్షల రూపాయలు తీసుకున్నారని సంవత్సరం గడుస్తున్నప్పటికీ ఇంతవరకు ఎటువంటి సమాధానం లేదని అడుగుతుంటే బెదిరింపులకు పాల్పడుతున్నారని న్యాయం చేయమని ఫిర్యాదు వచ్చిందని అన్నారు. వల్లమన్నాడు నుండి కవిత అనే వివాహిత వచ్చి తనకి వివాహం జరిగి రెండు సంవత్సరాలు అవుతుందని వివాహం జరిగిన నాటినుండి తన భర్త అత్తింటి వారు అదనపు కట్నం కోసం వేధింపులకు పాల్పడుతున్నారని న్యాయం చేయమని ఫిర్యాదు వచ్చిందని అన్నారు. మచిలీపట్నం నుండి సాల్మన్ అనే వ్యక్తి వచ్చి తన నివాస గృహానికి ఉన్న సరిహద్దుదారుడు తన స్థలాన్ని ఆక్రమించాలని చూస్తున్నారని, గోడ కట్టినప్పటికీ అక్రమంగా గోడను కూల్చివేసి తమపై భౌతికదాడికి పాల్పడుతున్నారని న్యాయం చేయమని ఫిర్యాదు వచ్చిందని ఇంకా పలు పిర్యాదు వచ్చాయని తెలిపారు.

## గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ పాలకవర్గం సమావేశం

**కొల్లూర్ సర్పంచ్ చింతల్ గట్టు శివరాజ్**



ఝురాసంగం జనవరి 19 (వాయిస్ టుడే): ఝురాసంగం మండల కేంద్రమైన గ్రామంలో కొల్లూరు మొదటి జనరల్ బాడీ సమావేశం నిర్వహించడం జరిగింది...జనరల్ బాడీ మీటింగ్ లో బాగంగా సోమవారం రోజున కొల్లూరు గ్రామ పంచాయతీ భవనంలో సమావేశం నిర్వహించడం జరిగింది...సమావేశం లో గ్రామ సర్పంచ్. ఉపసర్పంచ్,గ్రామ పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, గ్రామ అధికారులు పాఠశాల సిబ్బంది, అంగన్?వాడీ సిబ్బంది, మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం సిబ్బంధి, ఐకేపీ వీవోఏ సిబ్బంది, వెలుగుగ్రామఖ్య సంఘం అధ్యక్షులు ,వ్యవసాయ సిబ్బంది, విద్యుత్ సిబ్బంది, వైద్య సిబ్బంది, గ్రామ పారిశుద్ధ కార్మికులతో కలిసి గ్రామ సర్పంచ్ చింతలగట్టు శివరాజ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది గ్రామ సర్పంచ్ చింతలగట్టు శివరాజ్ మాట్లాడుతు గ్రామ అభివృద్ధిలో ప్రధాన పాత్ర వహించాలనీ గ్రామ ప్రజలకు,రేపటి పౌరులు పాఠశాల విద్యార్థులకు సేవలు అందించడమే మన ప్రధాన ఈజెండాగా పని చెయ్యాలని గ్రామ స్థాయి అధికారులకు వార్డు సభ్యులకు తెలియచేయడం జరిగింది.



# మహా మండపం పనులను పరిశీలించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



వేములవాడ టౌన్; జనవరి 19 (వాయిస్ టుడే): రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా రాజన్న ఆలయంలో నిర్మాణంలో ఉన్న మహామండపం రాఫ్టింగ్ ఫౌండేషన్ పనులను ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పరిశీలించారు.ఈ సందర్భంగా జరుగుతున్న పనుల నాణ్యత పురోగతిపై అధికారుల తో చర్చించారు.నిర్దేశిత గడువులోపు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఆలయ అభివృద్ధి పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.సమ్మక్క సారలమ్మ గద్దెల పునర్నిర్మాణం చేసి ప్రారంభించిన సందర్భంగా వేములవాడ రాజన్న ఆలయం లో జరుగుతున్న పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయం గా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను అడిగి తెలుసుకున్నారు.




## స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలను అందజేసిన ప్రణవ్

హుజురాబాద్ జనవరి 19 (వాయిస్ టుడే): మహిళల చుట్టే కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు కొనసాగుతున్నాయని వారు ఆర్థికంగా పరిపుష్ఠితి చెందుతేనే కుటుంబం తద్వారా రాష్ట్రం బాగుంటుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ అన్నారు. సోమవారం రోజున హుజురాబాద్ పట్టణంలో ఇందిరా మహిళా శక్తి సంఘం,పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. గత రెండు సంవత్సరాలకు గాను 73,93,823/- రూపాయల చెక్కులు 553 మహిళా సంఘాల బీపీఎల్ కుటుంబాలకు మెప్మా ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని దాంట్లో భాగంగానే ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోపే మహాలక్ష్మి పథకంలో ఉచిత బస్సు సౌకర్యాన్ని అందజేశామని,ఇందిరమ్మ ఇళ్ల ద్వారా సొంతింటి కలను నెరవేరుస్తున్నామని,పదేళ్ల నిరీక్షణ తర్వాత రేషన్ కార్డులు అందజేశామని,ప్రతి పేదవాడికి కడుపునిండా సన్న బియ్యం అందజేస్తున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేదల ప్రభుత్వమని ప్రజా ప్రభుత్వమని అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు అమల్లోకి తీసుకువస్తామని,త్వరలోనే హుజురాబాద్ లో డబుల్ బెడ్ రూంలను పంచుతామని,పేదల ప్రభుత్వమైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిండు మనసుతో ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ పట్టణ కమిషనర్ సమ్మయ్య,మున్సిపల్ అధికారులు,మెప్మా అధికారులు, హుజురాబాద్ పట్టణ టౌన్ అధ్యక్షుడు మేకల తిరుపతి,మహిళా అధ్యక్షురాలు వేముల పుష్పలత,కాంగ్రెస్ నాయకులు,మైనారిటీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళ లు ఆకాశమే హద్దు గా ముందుకు వెళ్లాలి

**ప్రజా సంక్షేమానికి పథకాల అమలు**

**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**వడ్డీ లేని రుణాల చెక్కులు పంపిణీ చేసిన; ప్రభుత్వ విప్**



వేములవాడ టౌన్; జనవరి 19 (వాయిస్ టుడే): మహిళలు ఆకాశమే హద్దు గా ముందుకు వెళ్లాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపు ఇచ్చారు. ఇందిరా మహిళా శక్తి కింద వేములవాడ పట్టణం లోని 392 (ఎస్ హెచ్ జీ)లకు దాదాపు రూ.1 కోటీ ల 46 లక్షల 19 వేల 636 రూపాయల చెక్కులను ఇందిరమ్మ చీరల ను వేముల వాడ పట్టణం లోని ఫంక్షన్ హాల్ లో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి సోమవారం పంపిణీ చేశారు.



# రోడ్డు భద్రతపై పాఠశాలలో డ్రాయింగ్ మరియు పెయింటింగ్ పోటీలు

### వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

### - హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు

జమ్మికుంట జనవరి 19 (వాయిస్ టుడే): జమ్మికుంట పట్టణం సెయింట్ థామస్ స్కూల్ లో జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాల సందర్భంగా హుజురాబాద్ రవాణా అధికారి కంచి వేణు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రహదారి భద్రతపై కనీస అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. రోడ్డు భద్రతపై డ్రాయింగ్ మరియు పెయింటింగ్ పోటీలు విద్యార్థులలో అవగాహన పెంచడానికి, నియమాలపై చైతన్యం తీసుకురావడానికి నిర్వహించబడతాయి, ఇందులో ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం, హెల్మెట్/సీట్‌బెల్ట్ ధరించడం, మద్యం సేవించి నడపడం వంటి అంశాలపై విద్యార్థులు తమ ఆలోచనలను డ్రాయింగ్ మరియు పెయింటింగ్ రూపంలో పంచుకుంటారు అన్నారు. ముఖ్యంగా రోడ్డు భద్రతా మాసోత్సవం సందర్భంగా వీటిని ఏర్పాటు చేస్తాయి.

ట్రాఫిక్ నియమాలు ఎరుపు లైట్ వద్ద ఆగడం, వేగ పరిమితులు పాటించడం, పాదచారులు నడిచే మార్గాలు (జీబ్రా క్రాసింగ్) వాడటం.

భద్రతా పరికరాలు ద్విచక్ర వాహనాలకు హెల్మెట్, కార్లకు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించడం.

మద్యం, మొబైల్ వాడకం: మద్యం సేవించి వాహనం నడపడం, డ్రైవింగ్ చేసేటప్పుడు ఫోన్ వాడటం ప్రమాదకరమని తెలియజేయడం.

వ్యవస్థీకృత రవాణా: ఆటోలు, బస్సుల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించకూడదు, సరైన పార్కింగ్ చేయాలి.

అవగాహన ప్రమాదాల నివారణకు విద్యార్థులు, ప్రజలు బాధ్యత వహించాలని, సురక్షితమైన రోడ్లను నిర్మించాలని ప్రోత్సహించడం. పోటీల ఉద్దేశ్యం. విద్యార్థులను బాధ్యతాయుతమైన రోడ్ యూజర్లుగా తయారు చేయడం. భవిష్యత్తు తరానికి రోడ్డు భద్రత ప్రాముఖ్యతను తెలియజేయడం. ప్రమాదాలను తగ్గించి, ప్రాణాలను కాపాడటం. ఈ పోటీలలో విద్యార్థులు తమ సృజనాత్మకతను ఉపయోగించి రోడ్డు భద్రతపై డ్రాయింగ్ మరియు పెయింటింగ్ పోస్టర్లు, నినాదాలు రాస్తారు. హెల్మెట్లు ధరించని వాహనదారులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హెల్మెట్? వినియోగంపై వివిధ రూపాల్లో ప్రచార కార్యక్రమాలో పాల్గొన్న వివిధ శాఖాధికారులకు, రోడ్డు భద్రతపై నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖనం పోటీల్లో విజేతలుగా నిలచిన విద్యార్థులు, ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సెంట్ థామస్ ప్రిన్సిపల్ శరణ్ రెడ్డి, కరస్పాండెంట్ సీనియర్ జోసెఫ్ మేరీ హేమంత్ రెడ్డి పరీక్ష ఇంచార్జి రవాణా శాఖ సిబ్బంది ట్రాన్స్పోర్ట్ కానిస్టేబుల్ నాగరాజు హోంగార్డ్ బుర్ర సురేష్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరికలు

**ప్రణవ్ నాయకత్వంలో కాంగ్రెస్ మరింత బలపడుతుంది.**

**కాంగ్రెస్ అంటే పేదల పార్టీ,**
**ఇలాంటి పార్టీలో చేరడం అదృష్టంగా భావిస్తున్నాము**



జమ్మికుంట జనవరి 19 (వాయిస్ టుడే): మున్సిపల్ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీలో చేరికల జోష్ పెరుగుతుంది. ఓ వైపు అభివృద్ధికి తాము పెద్దపీట వేస్తున్నామని,హుజురాబాద్ జమ్మికుంట మున్సిపాలిటీల అభివృద్ధి కేవలం కాంగ్రెస్ తోనే సాధ్యం అవుతుందని ప్రణవ్ అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ సమక్షంలో జమ్మికుంట పట్టణ సీనియర్ డాక్టర్ సురంజన్, ప్రముఖ వ్యాపార వేత్త ఒగ్గు రమేష్ లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ప్రణవ్. ఈ చేరికతో జమ్మికుంటలో కాంగ్రెస్ మరింత బలపడుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చిందని,ఇంచార్జిగా ప్రణవ్ ప్రజల్లో మమేకమవుతూ పార్టీని ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందజేస్తున్నారని ఈ సందర్భంగా వారి నాయకత్వంలో పని చేసేందుకే కాంగ్రెస్ పార్టీలో చేరాము అని డాక్టర్ సురంజన్ మరియు ఒగ్గు రమేష్ అన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో జమ్మికుంట,హుజూరాబాద్ మున్సిపల్ పీఠాలపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని అన్నారు.



## ఆడ్తి దారుల సంక్షేమ సంఘం అధ్యక్షునిగా ఎర్రబెల్లి రాజేశ్వరరావు

జమ్మికుంట జనవరి 19 (వాయిస్ టుడే): జమ్మికుంట స్థానిక ఆడ్తి దారుల భవనంలో అధికారులు సమావేశమై నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షునిగా పాకాల రవీందర్ రెడ్డి, అధ్యక్షునిగా ఎర్రబెల్లి రాజేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా మర్రి రామ్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా గుత్తి కుమార్, కోశాధికారిక రావికంటి సత్యనారాయణ, ముఖ్య సలహాదారునిగా కందాల తిరుపతి ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి ఆడ్తి దారుల సంక్షేమానికి కృషి చేస్తున్నానని. అదేవిధంగా ఎల్లవేళలా వారి అందుబాటులో ఉంటూ వారి యొక్క క్షేమాలు చూసుకుంటానని అన్నారు. తనపై నమ్మకంతో నాలుగవసారి అధ్యక్షునిగా అవకాశం కల్పించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్య, అడ్తిదరులు వొళ్ళల బాపుశట్టి, మామిడాల మనోహర్, పోల్సాని సంపత్ రావు, జనార్దన్ రెడ్డి, రాకం రమేష్, కడారి రవి, ఎగితా అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## హరిత సేనలో పాల్గొని మొక్క నాటిన విద్యార్థిని చిందం ప్రణతి



బోయినపల్లి జనవరి 19 (వాయిస్ టుడే ప్రతినిధి): మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేనలో భాగంగా బోయినపల్లి మండలం తడగొండ గ్రామంలోనీ తన జన్మదినం పురస్కరించుకొని కుటుంబం సభ్యులతో కలిసి వారి వ్యవసాయ క్షేత్రంలో మొక్క నాటిన తడగొండ మాజీ సర్పంచ్ చిందం రమేష్ జాహ్నవి ల పెద్ద కుమార్తె చిందం ప్రణతి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో పాల్గొని మా కూతురు ప్రణతి జన్మదినం పురస్కరించుకొని ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా మా వ్యవసాయ క్షేత్రంలో మొక్క నాటడం జరిగింది. ఇంత మంచి కార్యక్రమ చేపట్టి పలువురితో మొక్కలు నాటిస్తున్న సంతోష్ కుమార్ కి ధన్యవాదాలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న చిందం రమేష్ జాహ్నవి, ప్రణీత ,చిందం తిరుపతి, శశి,వందన ప్రియాంక మున్నూరు కాపు అధ్యక్షులు వార్డ్ సభ్యులు బుర్ర రాజు, చేపూరి మహిపాల్ ,రమేష్ ముదం కమలాకర్, దయ్యాల రాయమల్లు, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ మెంబర్ కమల్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన నీలోజీపల్లి సర్పంచ్



బోయినపల్లి జనవరి 19 (వాయిస్ టుడే ప్రతినిధి): మండలంలోని నీలోజీపల్లి గ్రామ నూతన సర్పంచ్ అనుముల భాస్కర్ సోమవారం జిల్లా ఎస్పీ మహేష్ బి .గీతే ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువతో సన్మానించారు. నూతన సర్పంచ్ కి ఎస్పీ శుభాకాంక్షలు తెలుపుతూ గ్రామన్నీ అభివృద్ధి పదములో నడిపించాలని ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అనుముల భాస్కర్ ,మాజీ వైస్ ఎంపీపీ కొనుకోటి నాగయ్య ,సెంచు సంపత్, గుడా కిషన్ ,గూడ రమేష్, ఆవుల లక్ష్మణ్, అనుముల దేవయ్య పాల్గొన్నారు.